సాక్షి 24|7

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు ఆదివారం | 27-8-2017



వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేయాలి

నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి

వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

- 7లో ▸

బాలాయపల్లి: లంచం తీసుకుంటూ పట్టుబడిన తహసీల్దార్ రాంబాబును విచారిస్తున్న ఏసీబీ అధికారులు



రెవెన్యూ.. అక్రమాల పుట్ట

జిల్లాలో రెవెన్యూ వ్యవస్థ అక్రమాల పుట్టగా మారింది. పేరుకే ఆన్‌లైన్ సేవలు.. వాస్తవానికి ప్రతిపనికీ చేయి తడపాల్సిందే.. లేదంటే తంటానే. శనివారం పట్టాదారు పాసు పుస్తకం కోసం బాలాయపల్లి తహసీల్దార్ రాంబాబు రైతు చెంచయ్య నుంచి రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దీంతో రెవెన్యూలో లంచాల అవతారం మరోసారి జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

- పాసుపుస్తకాల కోసం ఎదురు చూపులే
- సస్పెన్షన్‌లు, ఏసీబీ దాడులు చేస్తున్నా తగ్గని అవినీతి

2 లో

ప్రతి పనికీ చేయి తడపాల్సిందే



గణపతి బప్పా మోరియా

జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. భక్త బృందాల సభ్యులు ఆయా గ్రామాల్లో మంటపాలు ఏర్పాటు చేసి గణనాథుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. జై జై గణేశా.. జై కొడతా గణేశా, గణేశ్ మహరాజ్‌కు జై.. అంటూ ప్రత్యేక గీతాలతో హోరెత్తించారు. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. పలుచోట్ల నిర్వహించిన ఉట్టి మహోత్సవాల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొని కేరింతలు కొట్టారు.

8, 9 లో

సోమశిలకు భారీగా వరద నీరు

- 34వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- 10 టీఎంసీలకు చేరువలో జలాశయం


సోమశిల జలాశయం నీరు నిల్వ ఉన్న దృశ్యం

సోమశిల(ఆత్మకూరు): రాయలసీమ ప్రాంతాల్లో కురిసిన వర్షాలు సోమశిల జలాశయానికి వరంలా మారాయి. రెండు రోజుల్లోనే జలాశయానికి నాలుగు టీఎంసీల వరద వచ్చి చేరింది. రాయలసీమ ప్రాంతాలైన కర్నూలు, వైఎస్సార్ జిల్లాల్లో కురిసిన వర్షాలతో రెండు రోజులుగా జలాశయానికి వరద ప్రవాహం మొదలైంది. శుక్రవారం వెయ్యి క్యూసెక్కులతో మొదలైన వరద పెరుగుతూ శనివారం ఉదయం 5 వేల క్యూసెక్కులకు చేరింది. ఉదయం నుంచి వరద ప్రవాహం పెరుగుతూ ఉదయం 9 గంటలకే 23 వేల క్యూసెక్కులకు చేరింది. సాయంత్రానికి 26 వేల క్యూసెక్కులకు చేరింది. కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో పెన్నా పరివాహ ప్రాంతం నుంచి పెన్నా నదికి రాజోలు సమీపంలో ఆరు వేల క్యూసెక్కుల వంతున వరద ప్రవహిస్తోంది. వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు, జమ్మలమడుగు తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షాలతో వరద నీరు జలాశయానికి చేరుతోంది. జలాశయానికి మరికొన్ని రోజులు వరద కొనసాగవచ్చునని ఈఈ దేశ్ నాయక్ తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో శనివారం రాత్రికి 9.45 టీఎంసీల ఉన్న నీటి నిల్వ ఆదివారం ఉదయానికి 10 టీఎంసీలకు చేరనుంది. జలాశయం నుంచి తాగునీటి అవసరాల దృష్ట్యా 50 క్యూసెక్కులు, వినాయక చవితి వేడుకల్లో భాగంగా నిమజ్జన కార్యక్రమాలకు 500 క్యూసెక్కుల నీటిని డెల్టాకు విడుదల చేస్తున్నారు. జలాశయం ప్రాంతంలో 5.4 మీ.మీ.ల వర్ష పాతం నమోదైంది. సగటున 31 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో వృథా అవుతోంది.

1,150 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

ముత్తుకూరు(సర్వేపల్లి): నేలటూరులోని దామోదరం సంజీవయ్య ఏపీజెన్‌కో ప్రాజెక్ట్‌లో విద్యుత్ ఉత్పత్తి పెంచారు. కొద్ది రోజులుగా ఒకటో యూనిట్‌లోనే విద్యుత్ ఉత్పత్తి సాగించారు. అయితే ఓ ప్రయివేటు ప్రాజెక్ట్‌లో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయడంతో ఇక్కడ రెండు యూనిట్ల నుంచి ఉత్పత్తి చేపట్టాల్సి వచ్చింది. ఇందులో భాగంగా ఒకటో యూనిట్‌లో 550 మెగావాట్లు, రెండో యూనిట్‌లో 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని ప్రాజెక్ట్ ఇంజినీర్లు శనివారం తెలిపారు. బొగ్గు నిల్వలు 40,000 టన్నులు మాత్రమే ఉన్నాయి. రెండు యూనిట్ల నుంచి ఉత్పత్తి కొనసాగిస్తే, ఈ బొగ్గు నిల్వలు మూడు రోజులకే నిండుకుంటాయి.

రెవెన్యూ.. అక్రమాల పుట్ట

నెల్లూరు(అర్బన్) :

రెవెన్యూ వ్యవస్థలో కింది స్థాయి సిబ్బంది నుంచి తహసీల్దారు వరకు లంచాల మత్తులో మునిగి తేలుతున్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు, పొజిషన్ సర్టిఫికెట్లు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, భూరికార్డుల మ్యుటేషన్ ఇలా ఏ పని చేయాలన్నా బల్లకింద చేతికి పైసలందించాల్సిందే. సాధారణంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న 45 రోజుల్లో పట్టాదారు పాసు పుస్తకాలు రైతులుకు ఇవ్వాలి. అయితే జిల్లాలో ఏ మండలంలో కూడా సకాలంలో ఇవ్వడం లేదనే విమర్శలున్నాయి.

తగ్గని లంచావతారులు

అవినీతిపై కలెక్టర్ ముత్యాలరాజు సస్పెన్షన్‌ల కొరడా ఝుళిపిస్తున్నప్పటికీ ప్రతిరోజు ఏదో ఒక మూల లంచావతారులు ప్రజలను ఇబ్బంది పెడుతున్న తీరు బయటపడుతూనే ఉంది. అవినీతిని ఉపేక్షించకుండా పూర్తి స్థాయిలో కూకటి వేళ్లతో పెకలించేందుకు అధికారులు ఇంకా సమర్థవంతంగా పనిచేయాల్సి ఉందని ప్రజలు కోరుతున్నారు.

కొన్ని ఉదాహరణలు

- కలువాయి మండలం యదనపర్తిలో సర్వే నంబర్ 495/2లో కుమారమ్మ అనే మహిళకు 5.20 ఎకరాలు పొలం ఉంది. ఆమెకు పట్టాదారు పాసు పుస్తకాలు సైతం ఉన్నాయి. ఆ పుస్తకాలు పెట్టి బ్యాంక్‌లో సైతం లోను తీసుకున్నారు. అడంగళ్, 1బీలో ఆమె పేరుంది. వేరేవారి లబ్ధి కోసం బల్లకింద చేయి చాపిన అప్పటి తహసీల్దారు, వీఆర్వోలు ఆమెకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలు రద్దు చేశారు. జేసీగా ఉన్న అప్పటి సౌరబ్‌గౌర్ కుమారమ్మది 100 శాతం న్యాయమేనని రాశారు. అయినా ఐదేళ్లుగా తిరుగుతున్నా న్యాయం జరగలేదు. అంతేకాక వీరు జేసీ ఇంతియాజ్‌అహ్మద్‌కు తమకు న్యాయం చేయాలని ఏడాది క్రితమే అర్జీ సమర్పించారు. దీనిని జేసీ కోర్టులోనికి రాకుండా సంబంధిత క్లర్కు అడ్డుకుంటూ వచ్చారు. ఇటీవల దీనిమీద లబ్ధిదారులు గొడవ చేసేసరికి ప్రస్తుతం ఈ ఫైలు కదిలింది. న్యాయం ఇంకా జరగలేదు.
- ఆత్మకూరు మండలం నల్లపురెడ్డి పల్లె దళిత కుటుంబానికి చెందిన పాణెం పెంచలరావు కుటుంబం తమ తాతల కాలం నుంచి రెండున్నర ఎకరాల కాలువ పోరంబోకు మెట్టపొలాన్ని సాగు చేసుకుంటున్నారు. ఈ స్థలానికి పట్టా ఇచ్చే అవకాశం చట్టరీత్యా ఉండదు. వర్షాలు వరుసగా పడకపోవడంతో ఒక సంవత్సరం హైదరాబాద్‌కు కూలిపనుల కోసం వలస పోయారు. ఇంతలో ఆ పొలాల గుండా సోమశిల కాలువ వచ్చింది. గ్రామానికి చెందిన మోతుబరి పాణెం పెంచలయ్యకు చెందిన రెండున్నర ఎకరాల భూమిని ఆక్రమించుకున్నాడు. తహసీల్దారు చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా పాణెం పెంచలయ్యకు న్యాయం జరగలేదు. లంచాలు తీసుకున్న అప్పటి తహసీల్దారు గ్రామ మోతుబరికి అండగా నిలిచారు. ఇప్పటికీ న్యాయం జరగలేదు.
- వింజమూరు మండలంలో ప్రభుత్వ భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో నాలుగు రోజుల క్రితం అప్పట్లో ఆర్‌ఐగా, ప్రస్తుతం సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఓ ఉద్యోగిని సస్పెండ్ చేశారు. తహసీల్దారు పాత్ర మరిచి పోయారు.
- ఏఎస్‌పేట మండలం కుప్పురుపాడు గ్రామానికి చెందిన వై.రమణయ్య పట్టాదారు పాసుపుస్తకాల కోసం ఏడాది క్రితం మూడు నెలలపాటు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగాడు. గ్రామ పెద్ద అక్కడి రెవెన్యూ సిబ్బంది తనకు తెలుసని చెప్పాడు. రూ.10 వేలు ఇస్తే పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పిస్తానని తెలిపారు. లంచంగా రూ.10వేలు సిబ్బంది కి ఇప్పించాడు. సిబ్బంది డూప్లికేట్ పాసుపుస్తకాలు ఇచ్చారు. తనకిచ్చిన పుస్తకాలు డూప్లికేట్ అనే సంగతి మూడు నెలల తరువాత తెలుసుకున్న ఆయన గొడవ పెట్టుకునేసరికి రెండు దఫాలుగా ఆయన డబ్బులు ఆయనకి చెల్లించేశారు.
- ఉదయగిరి నియోజకవర్గంలో పసుపు కుంభకోణంలో భారీ స్థాయిలో వీఆర్వోలు ఇరుక్కుని సస్పెండ్ అయిన విషయం తెలిసిందే.
- వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ భూముల్లో టేకు చెట్లు నరికి అధికారపార్టీ నేత సొమ్ము చేసుకున్న ఘటనలో అప్పటి నెల్లూరు తహసీల్దార్ పాత్ర అందరికీ తెలిసిందే.
- నెల్లూరు వైఎస్సార్ నగర్‌లో సైతం నాటి ఆర్‌ఐలు ఒకే నివేశన స్థల ప్లాటుకు డబ్బులు తీసుకుని ఇద్దరికి పట్టాలు ఇచ్చిన విషయం తెలిసిందే. మచ్చుకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. జిల్లాలో ఇలాంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయి.

వారాంతపు పరీక్షలు కచ్చితంగా నిర్వహించాలి

- కలెక్టర్ ముత్యాలరాజు

నెల్లూరు(అర్బన్):

ఎంసెట్, ఇతర పోటీ పరీక్షలు బాగా రాసేందుకు ప్రభుత్వ రెసిడెన్షియల్ కళాశాలల విద్యార్థులకు కచ్చితంగా వారాంతపు పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ముత్యాలరాజు అధికారులకు సూచించారు. శనివారం ఆయన తన క్యాంప్ కార్యాలయంలో 13 రెసిడెన్షియల్ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో విద్యార్థుల ప్రగతిని సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎంసెట్ ఓరియంటెడ్‌గా ఉండే విధంగా వారంతపు పరీక్షలు నిర్వహించాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ కనపరిచి బాగా చదివే విధంగా చూడాలన్నారు. సమావేశంలో డీఆర్‌ఓ వెంకటసుబ్బయ్య, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూదన్‌రావు, రెసిడెన్షియల్ కళాశాలల జిల్లా కో–ఆర్డినేటర్ హేమలత, ఐటీడీఏ పీవో కమలకుమారి, సమన్వయకర్త బలరామిరెడ్డి పాల్గొన్నారు.


రెసిడెన్షియల్ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో మాట్లాడుతున్న కలెక్టర్

అంగన్‌వాడీలకు మెరుగైన వసతులు

అన్ని అంగన్‌వాడీ సెంటర్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముత్యాలరాజు అధికారులను కోరారు. శనివారం తమ క్యాంప్ కార్యాలయంలో ఆయన అధికారులతో మాట్లాడారు. ఐసీడీఎస్ ఇన్‌చార్జి పీడీ ప్రశాంతి పాల్గొన్నారు.

రూర్బన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

గ్రామీణ ప్రాంతాల్లో పట్టణ వసతులు కల్పించేందుకు ఏర్పాటు చేసిన రూర్బన్ అనే పథకాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ముత్యాలరాజు అధికారులను ఆదేశించారు. శనివారం ఈ పథకంపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ పథకాన్ని కేంద్రం పైలెట్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రంలో ఐదు క్లస్టర్లలో ఏర్పాటు చేసిందన్నారు. మన జిల్లాలో ఈ పథకాన్ని వెంకటాచలం క్లస్టర్‌కు మంజూరు చేశారన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి సీఈఓ వసుమతి, ఆర్‌డీఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వనం- మనం విజయవంతం చేద్దాం

విస్తారంగా మొక్కలు నాటడం, వాటిని పరిరక్షించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనం – మనం కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం దర్గామిట్టలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సామాజిక అటవీ శాఖ సంఘ సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. వనం–మనం కార్యక్రమంలో ఈ సంవత్సరం అన్ని శాఖల అధికారులు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. గత నెల ఒకటో తేదీన ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. వర్షాలు కురుస్తున్నందున ప్రతి శనివారం ఇలా 19 వారాల పాటు వనం–మనం కార్యక్రమాలను జిల్లాలో చేపట్టాలని కోరారు. అన్ని శాఖల అధికారులు లక్ష్యాలను నిర్దేశించుకుని ఈ నెల 31వ తేదీ నాటికి నివేదికలు తనకు అందజేయాలన్నారు. ప్రతి శనివారం విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం, సాయిల్ కన్జర్‌వేషన్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. సోషల్ ఫారెస్టరీ డీఎఫ్‌ఓ జి.పి.ఆనందరావు, జెడ్పీ ఇన్‌చార్జి సీఈఓ డి.వసుమతి, డీఆర్డీఏ పీడీ లావణ్యవేణి, ఐటీడీఏ పీఓ కమలకుమారి, ఉద్యానవనశాఖ ఏడీ ఉమాదేవి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇల్లు కూల్చివేత అడ్డగింత.. ఉద్రిక్తత

నెల్లూరు(వేదాయపాళెం) : కొత్తూరు భారతీనగర్‌లో శనివారం ఓ స్థలం వద్ద వివాదం నెలకొంది. సర్వే నంబరు 2068/1లోని భూమిలో ఉప్పు తిరుపాల్ అనే వ్యక్తి గృహాన్ని నిర్మించుకుని జీవిస్తున్నాడు. గూడూరు, విజయవాడకు చెందిన కొందరు మరికొందరిని వెంటబెట్టుకొని ఈ స్థలం వద్దకు చేరుకొని జేసీబీ వాహనంతో ఇంటిని కూల్చే ప్రయత్నం చేశారు. తిరుపాలు కుటుంబ సభ్యులు, స్థానికులు జేసీబీ వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో స్థానికులు కూడా ఆగ్రహంతో రెచ్చిపోయారు. దీంతో వివాదానికి పాల్పడిన వ్యక్తులు వెనుదిరగాల్సి వచ్చింది. బాధితుడు తిరుపాలు మాట్లాడుతూ తాము ఉంటున్న స్థలానికి సంబంధించి కోర్టులో తనకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. గూడూరు, విజయవాడ ప్రాంతాలకు చెందిన నాని, పేరం మస్తాన్‌రావు, పేరం శ్రీలక్ష్మి, ఉడతా సుమన్‌లు స్థలం ఖాళీ చేయాలంటూ దౌర్జన్యానికి దిగుతున్నాడని వాపోయాడు. బాధితుడు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఏసీబీ వలలో బాలాయపల్లి తహసీల్దార్

- పట్టాదారు పాసు పుస్తకం మంజూరుకు రూ.50వేలు డిమాండ్
- మధ్యవర్తి ద్వారా రూ.40వేలకు బేరం
- ఏసీబీని ఆశ్రయించిన గిరిజనుడు
- రూ.30వేలు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు


రికార్డులను పరిశీలిస్తున్న ఏసీబీ డీఎస్పీ పరమేశ్వర్

బాలాయపల్లి: పట్టాదారు పాసు పుస్తకం మంజూరుకు గిరిజనుడి నుంచి రూ.40వేలు లంచం డిమాండ్ చేసిన మండల తహసీల్దార్ రాంబాబును ఏసీబీ అధికారులు శనివారం వల పన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ పరమేశ్వరరావు కథనం మేరకు.. బాలాయపల్లి మండలం గొట్టికాడు గ్రామానికి చెందిన అద్దూరు చెంచయ్య గిరిజనుడు. తన తల్లి రాఘమ్మ పేరుపై ఉన్న భూమికి సంబంధించి పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలని మూడు నెలల క్రితం మీసేవలో దరఖాస్తు చేశాడు. పాసు పుస్తకం మంజూరులో జాప్యం జరగడంతో తహసీల్దార్ రాంబాబును సంప్రదించాడు. ఇందుకు తహసీల్దార్ రూ.50 వేలు లంచం డిమాండ్ చేశాడు. గిరిజనుడినైన తన వద్ద అంత మొత్తం లేదని, మొదట రూ.30వేలు, పట్టాదారు పాసుపుస్తకం చేతికందిన


ఏసీబీని ఆశ్రయించిన చెంచయ్య

తరువాత రూ.10 వేలు అందజేస్తానని చెంచయ్య దళారుల ద్వారా ఒప్పందం కుదుర్చుకున్నాడు. అనంతరం లంచం ఇచ్చేందుకు ఇష్టం లేక ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ అధికారుల సూచన మేరకు చెంచయ్య శనివారం రూ. 30 వేలు తహసీల్దార్ రాంబాబుకు అందజేసి బయటకు రాగానే ఏసీబీ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు.


డీటీని విచారిస్తున్న ఏసీబీ అధికారులు


పట్టుబడిన సొమ్ముతో తహసీల్దార్ రాంబాబు

రెవెన్యూ అధికారులపై ఏసీబీ అధికారుల ఆగ్రహం

ఏసీబీ అధికారుల దాడులతో కార్యాలయంలో పనిచేస్తున్న అటెండర్లు పరారయ్యారు. రికార్డులు ఎక్కడాని డీటీ ఖాన్, ఆర్ఐ శిరీష, సీనియర్ అసిస్టెంట్ రఫీలను ప్రశ్నించగా సమాధానం చెప్పకపోవడంతో ఏసీబీ అధికారులు మండిపడ్డారు. ఎన్ని నెలలుగా పనిచేస్తున్నారు..మీరు ప్రభుత్వ ఉద్యోగులా కాదా..మీరు జీతం తీసుకోవడం లేదా..ఇంత నిర్లక్ష్యంగా ఎందుకు ఉంటున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇందుకు డీటీ ఖాన్ రెండు నెలల క్రితం డీటీగా ప్రమోషన్‌పై బాలాయపల్లికి వచ్చానని, ఇంత వరకు చార్జి షీటు తీసుకోలేదని, కేవలం బీరువా తాళాలు మాత్రమే ఇచ్చారని విన్నవించగా, ఏసీబీ డీఎస్పీ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు నెలల నుంచి ఉద్యోగం చేయడం లేదా... ఆర్డీఓ వచ్చారా...రికార్డులు చూశారా..మీపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని మండిపడ్డారు. అనంతరం ఆర్ఐ శిరీషను విచారించారు. మీసేవ రికార్డులు...రెండు నెలల్లో ఎన్ని పాసుపుస్తకాలు చేశారనే విషయాలపై ఆరా తీశారు. అటెండర్లను పిలిపించి విచారించారు. రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలోని సిబ్బంది తీరును ఆర్డీఓ, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి శాఖపరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం తహసీల్దార్ రాంబాబును నెల్లూరు ఏసీబీ కార్యాలయానికి తీసుకెళ్లారు. ఈ దాడుల్లో ఏసీబీ సీఐలు శ్రీహరి,శివకుమార్ పాల్గొన్నారు.

డెంగీతో బాలుడి మృతి


మృతి చెందిన బాలుడు

విడవలూరు: డెంగీతో బాలుడు మృతి చెందిన ఘటన మండలంలోని తుమ్మగుంట దళితవాడలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాలు..గ్రామానికి చెందిన బీ అఖిల్(8)కు మూడ్రోజుల క్రితం డెంగీ జ్వరం సోకగా చెన్నైకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. వినాయక చవితి రోజున బాలుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

కాలువలో పడి కార్పొరేషన్ వర్కర్ మృతి


మృతి చెందిన కామాక్షయ్య

నెల్లూరు సిటీ: కార్పొరేషన్ అవుట్‌సోర్సింగ్ వర్కర్ ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయి మృతి చెందాడు. శుక్రవారం రాత్రి చోటు చేసుకున్న ఈ ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల మేరకు..నగరంలోని వనంతోపు సెంటర్‌లో నివాసం ఉంటున్న ఎర్రబల్లి కామాక్షయ్య(46) నెల్లూరు నగర పాలక సంస్థలో అవుట్‌సోర్సింగ్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. వినాయక చవితి రోజున తన స్నేహితులతో కలిసి బీవీనగర్‌లోని వినాయకుడి విగ్రహం వద్ద ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని రాత్రి ఇంటికి వచ్చాడు. అనంతరం స్నానం చేసి సోదరి ఇంటికి బయలుదేరాడు. శనివారం ఉదయం కామాక్షయ్య గొలగమూడి రోడ్డులోని కావేరీ అవెన్యూ సమీపంలో కాలువలో పడిపోయి మృతి చెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కాలువ గోడపై మద్యం సేవిస్తూ ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయి ఊపిరి ఆడక మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ఐదో నగర పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

990కిలోల నిషేధిత క్యాట్‌ఫిష్ పట్టివేత

● ముగ్గురు స్మగ్లర్ల అరెస్ట్


క్యాట్ ఫిష్‌ను రెవెన్యూ అధికారులకు చూపుతున్న ఎస్సై

తడ: నిషేధిత క్యాట్ ఫిష్‌ను నెల్లూరు నుంచి చెన్నైకి అక్రమంగా తరలిస్తుండగా తడ పోలీసులు శనివారం వేకువన పట్టుకున్నారు. తడ ఎస్సై దాసరి వెంకటేశ్వరరావు వివరాల మేరకు.. కొండూరు పంచాయతీ వద్ద జాతీయరహదారిపై శనివారం వేకువన వాహనాల తనిఖీ చేపట్టిన పోలీసులకు పైన పట్టకప్పుకుని వస్తున్న ఓ మినీ వ్యాను కనిపించింది. వ్యానును ఆపి పరిశీలించగా, 11 డ్రమ్ముల్లో 990 కిలోల క్యాట్ ఫిష్‌తో పాటు 180 కిలోల జిలేబీ చేపలు ఉన్నాయి. దీంతో వ్యాన్‌తో పాటు డ్రైవర్ తోట సురేష్, మరో వ్యక్తి రమేష్‌ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. వాహన యజమాని షేక్ అన్సార్ బాషాను అదుపులోకి తీసుకుని ఏపీ ప్రాంతాల్లో నిషేధిత క్యాట్ ఫిష్ సాగుచేస్తున్నారనే వివరాలు సేకరించారు. అనంతరం రెవెన్యూ, మత్స్యశాఖ అధికారులకు సమాచారం అందించారు. నిషేధిత చేపలను నిర్జన ప్రదేశంలో వీఆర్వోలు రాధాకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు సమక్షంలో జేసీబీతో గుంతతీయించి పూడ్చిపెట్టారు.

అదనపు కట్నం కోసం వేధింపులపై ఫిర్యాదు

నెల్లూరు సిటీ: అదనపు కట్నం కోసం భర్త మానసికంగా, శారీరకంగా వేధించడంపై భార్య శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల వివరాల మేరకు..నగరంలోని మూలాపేట రొట్టెలవీధికి ఎస్‌కే కరిముల్లా, ఫర్హానాకు 2006లో వివాహమైంది. కుమార్తె పుట్టినప్పట్నుంచి కరిముల్లా తన తల్లి మస్తాన్‌బీ, సోదరుడితో కలిసి అదనపు కట్నం కోసం ఫర్హానాను మానసికంగా, శారీరకంగా వేధించడం మొదలుపెట్టాడు. దీంతో బాధితురాలు శనివారం ఒకటో నగర పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధురాలి మృతి

నెల్లూరు సిటీ: రైలు ఢీకొని గుర్తుతెలియని వృద్ధురాలు మృతి చెందిన ఘటన కొండాయపాళెం గేటు సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల వివరాల మేరకు..నగరంలోని కొండాయపాళెం గేటు సమీపంలో గుర్తుతెలియని వృద్ధురాలు(50) పట్టాలు దాటుతుండగా చెన్నై వైపు వెళ్లే రైలు ఢీకొనడంతో మృతి చెందింది. మృతురాలు తెలుపురంగు పంజాబీ టాప్, పింక్ రంగు ప్యాంట్ ధరించి ఉంది. స్థానికులు గమనించి రైల్వే పోలీసులకు సమాచారం అందజేశారు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఉండడంతో వివరాలు లభ్యం కాలేదు. హెడ్‌కానిస్టేబుల్ వరలక్ష్మి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చవితి వేడుకల్లో అపశ్రుతి

- విద్యుదాఘాతంతో ఇద్దరు దుర్మరణం
- కొమ్మినేనిపల్లిలో పండగపూట విషాదం


ఎల్లంపాటి హరీష్ (ఫైల్)


ఎ.సత్యనారాయణ (ఫైల్)

సూళ్లూరుపేట: మండలంలోని కొమ్మినేనిపల్లిలో వినాయక చవితి ఏర్పాట్లలో అపశ్రుతి చోటు చేసుకుంది. వినాయకుడి మండపంలో రంగు కాగితాలు అంటిస్తూ విద్యుదాఘాతానికి గురై ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీ సుల కథనం మేరకు..కొమ్మినేనిపల్లి గ్రామంలోని ఆల యం వద్ద వినాయకుడ్ని ఏర్పాటు చేసేందుకు గురువారం రాత్రి అందరూ కలిసి మండపాన్ని అలంకరిస్తున్నారు. గ్రామానికి చెందిన ఎల్లంపాటి హరీష్ (20), ఎలింబేటి సత్యనారాయణ (41) రంగు కాగితాలను అంటించేందుకు ఓ వైపు గోడకు, మరోవైపు కరెంట్ స్తంభానికి ఉన్న జీఏ వైరుకు దారం కట్టారు. ఈ క్రమంలో భారీ వర్షం కురవడంతో షార్ట్‌సర్క్యూట్‌తో స్తంభం నుంచి జీఏ వైరుకు విద్యుత్ ప్రసారం జరిగింది. వర్షం ఆగిపోయాక రంగు కాగితాలు అంటించుకుంటూ జీఏ వైరు వద్దకు వెళ్లిన హరీష్ షాక్‌కు గురయ్యాడు. కింద పడిపోతున్న హరీష్‌ను గమనించిన సత్యనారాయణ పరుగున వెళ్లి పట్టుకోవడంతో అతను షాక్‌కు గురయ్యాడు. స్థానికులు గమనించి వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేసి తీవ్రంగా గాయపడిన ఇద్దర్ని పక్కకు తొలగించారు. అనంతరం ఆస్పత్రికి తరలించేలోగా ఇద్దరు చనిపోయారు. దీంతో పండగనాడు గ్రామంలో విషాద ఛాయలు అలుముకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎస్సై కే ఇంద్రసేనారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే కిలివేటి పరామర్శ

కొమ్మినేనిపల్లిలో విద్యుదాఘాతంతో మృతి చెందిన ఎల్లంపాటి హరీష్, ఎలింబేటి సత్యనారాయణ కుటుంబాలను ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరామర్శించారు. వినాయక చవితి ఏర్పాట్లలో ఉండగా చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. రెండు కుటుంబాలను ఆదుకోవడానికి తనవంతు ప్రయత్నం చేస్తానన్నారు. ఎమ్మెల్యే వెంట వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి దువ్వూరు బాలచంద్రారెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి నలుబోయిన రాజసులోచనమ్మ, పట్టణపార్టీ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్‌రెడ్డి ఉన్నారు.

భవిష్యం



మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

దత్తతకు చట్టబద్ధత

● అనాథ బాలలకు ఆసరా

నెల్లూరు (వేదాయపాళెం) : విధివంచితులు, పరిస్థితుల ప్రాబల్యం కారణంగా అనాథలుగా మారిన శిశువులను మహిళా స్త్రీ,శిశు సంక్షేమ శాఖలోని శిశు గృహ అక్కున చేర్చుకుంటోంది. అక్కడ వారిని సంరక్షించి దత్తత ఇస్తారు. ఇటీవల కాలంలో ఆడబిడ్డ పుట్టిందంటూ ప్రసవం తర్వాత ముళ్ల పొదల్లోనూ చెత్తకుండీల్లో పడేసి వెళ్తున్నారు. నెల్లూరు దర్గామిట్ట రెవెన్యూ కాలనీలో ఉన్న శిశుగృహలో 11 మంది బాలబాలికలు ఉన్నారు. వీరంతా ఒక నెల వయస్సు నుంచి మూడేళ్లలోపు వయస్సు కలిగిన వారే. అందులో ఇద్దరు బాలికలు, ఇద్దరు బాలురు మాత్రం తాత్కాలిక ఆశ్రయం పొందుతున్నారు. 2015 ఆగస్టు నుంచి ఇప్పటి వరకు శిశు గృహ ద్వారా 41 మంది అనాథ బాలలను దత్తత ఇచ్చారు. స్పెయిన్ దేశస్తులు తమకు పిల్లలు దత్తత కావాలని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా, అక్కడ ఇండియన్ ఎంబసీ వారి స్థితిగతులపై విచారించి దత్తత ఇచ్చేందుకు ఎలాంటి అభ్యంతరాలు లేవని ధ్రువీకరణ పత్రం జారీ చేసింది. దీంతో గత నెల 22వ తేదీన నెల్లూరు శిశుగృహలోని ఆరేళ్ల మున్నీ, మూడేళ్ల సమీరా అనే అక్కా చెల్లెళ్లను జేసీ–2 వెంకటసుబ్బారెడ్డి సమక్షంలో స్పెయిన్ దేశస్తులకు దత్తత ఇచ్చారు.



దత్తత తీసుకుంటున్న స్పెయిన్ దేశస్తులు (ఫైల్)

దత్తతకు నిబంధనలు

- పాన్ కార్డు కలిగి ఉండాలి.
- ఒకరికి 45 ఏళ్లు మించకుండా, భార్యాభర్తలకు కలిసి 90 ఏళ్లు వయస్సు మించకుండా ఉన్న వారికి పుట్టిన శిశువు నుంచి రెండేళ్ల వయస్సు పిల్లలను దత్తత ఇస్తారు.
- ఒకరికి 50 ఏళ్లు దాటిన వారు ఉంటే భార్యాభర్తలకు కలిపి 100 ఏళ్లు దాటని వారికి రెండేళ్ల వయస్సు నుంచి ఎనిమిదేళ్ల వయస్సు పిల్లలను దత్తత ఇస్తారు.
- ఒకరికి 55 ఏళ్లు దాటిన వారు భార్యాభర్తలకు 105 ఏళ్ల దాటని వారికి 4 ఏళ్ల నుంచి 18 ఏళ్లలోపు వారిని దత్తత ఇవ్వటం జరుగుతుంది.
- ఆన్‌లైన్‌లో www.cara.nic.in లో దత్తత స్వీకరణ కోరే వారి పేర్లు నమోదు చేసుకోవాలి.
- తాము ఎంపిక చేసుకున్న మూడు రాష్ట్రాల్లో దత్తత స్వీకరణ పొందే అవకాశం ఉంది.
- ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న తర్వాత 20 రోజుల్లోపు ధ్రువీకరణ పత్రాలు ఆన్‌లైన్‌లో పొందుపరచాల్సి ఉంటుంది.
- వివాహ ధ్రువీకరణ పత్రం, భార్యాభర్తల జననధ్రువీకరణ పత్రాలు, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఆధార్‌కార్డులు పొందుపరచాల్సి ఉంటుంది.
- దత్తత కోరుకునే వారికి హెచ్‌బీఎస్‌ఏజీ, హెచ్‌ఐవీ, టీబీ వ్యాధులు లేనట్లుగా వైద్యులు ధ్రువీకరించిన పత్రం అవసరం.
- ఆ తదుపరి దరఖాస్తుదారుల స్థానికత ఆధారంగా బాలల సంరక్షణ అధికారులు విచారణ జరిపి 30 రోజుల్లోపు ఆన్‌లైన్‌లో నివేదికలు పంపుతారు.

సీనియార్టీ ప్రతిపాదికన అనాథ బిడ్డల దత్తత

ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలోని శిశు గృహలున్నాయి. దరఖాస్తుదారుల సీనియార్టీ ప్రాతిపదికన ఆన్‌లైన్‌లో దత్తత స్వీకరణకు సంబంధించి దరఖాస్తుదారులకు సమాచారం అందుతుంది. దత్తత స్వీకరణదారులకు సహకరించాల్సిందిగా బాలల సంరక్షణ అధికారికి సమాచారమిస్తారు. ఆయా జిల్లాలోని శిశుగృహాల్లో ప్రస్తుతం అనాత బాలల తక్కువ సంఖ్యలోనే ఉన్నారు. ఒక్క నెల్లూరు జిల్లాలోనే ప్రస్తుతం ఏడుగురు బాలబాలికలు అనాథలుగా దత్తతకు సిద్ధంగా ఉన్నారు. దత్తత స్వీకరణకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుంది. జిల్లాలో ఎక్కడైనా అనాధ శిశువులు, బాలలు దొరికినటయితే శిశుగృహకు సమాచారం అందించాలని శిశు గృహ అధికారులు కోరుతున్నారు. వివరాలకు 9491064151, 0861–2355477 నంబర్లలో తెలియజేయాలని కోరారు.



నెల్లూరులోని బాలల సంరక్షణ అధికారి కార్యాలయం

దత్తత చట్టబద్ధత అవసరం



దత్తత విషయంలో చట్టబద్ధత అవసరం. చట్టపరంగా దత్తత తీసుకుంటే మంచిది. ఆడ పిల్ల పుట్టిందని ఎక్కడో పడవేయకుండా తమకు సమాచారం అందిస్తే మేమే సంరక్షిస్తాం. శిశు గృహాల్లో ప్రస్తుతం అనాథ పిల్లలు తక్కువగా ఉండటంతో దత్తత స్వీకరణకు కాలయాపన జరుగుతున్న మాట వాస్తవమే. – సురేష్, బాలల సంరక్షణ జిల్లా అధికారి

యోగా ఎగ్జామినర్‌గా స్వప్న ఎన్నిక



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : ఆయుష్ జాతీయ యోగా మాస్టర్లకు నిర్వహించే పరీక్షలకు నెల్లూరుకు చెందిన యోగా శిక్షకురాలు జేకే స్వప్న ఎన్నికైనట్లు జిల్లా యోగా మిత్రమండలి నెల్లూరు డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ శనివారం తెలిపారు. విశాఖపట్నంలో ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు జరిగే క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లెవల్–1, 2 పరీక్షలకు ఎగ్జామినర్‌గా స్వప్న ఎన్నిక కావడం పట్ల పలువురు యోగా శిక్షకులు, అభ్యాసకులు హర్షం వ్యక్తం చేశారు.

కండలేరులో 3.586 టీఎంసీలు

రాపూరు : కండలేరు జలాశయంలో శనివారం నాటికి 3.586 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు కండలేరు జలాశయం ఈఈ సురేష్ తెలిపారు. సత్యసాయిగంగ కాలువకు 255 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్‌కు 10 క్యూసెక్కుల వంతున నీరు విడుదల చేస్తున్నట్లు ఆయన వివరించారు.

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు

వసంతోత్సవం – ఖాళీ లేవు

ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

నెల్లూరు బులియన్

24 క్యారెట్ల బంగారం
ఒక గ్రామ్ రూ.3,002

22 క్యారెట్ల బంగారం
ఒక గ్రామ్ రూ.2,780

వెండి కిలో రూ.40,100

వెండి గ్రాము రిటైల్ ధర రూ.42.00

(బులియన్ మార్కెట్ సమాచారం మేరకు)

నెల్లూరు వాతావరణం

గరిష్టం: 34.4°/ కనిష్టం: 26.4°

నేడు
ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
మధ్యాహ్నం వేడిగా ఉంటుంది.
గరిష్టం: 34 సీ, కనిష్టం: 27 సీ

సోమవారం
చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
మధ్యాహ్నం వేడిగా ఉంటుంది.
గరిష్టం: 33 సీ, కనిష్టం: 26 సీ.

మంగళవారం
చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది.
గాలులు వీచే అవకాశం ఉంది
ఆకాశం మేఘావృతమై ఉంటుంది.
గరిష్టం: 33 సీ, కనిష్టం: 25 సీ

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ చికెన్ ధరలు

బ్రాయిలర్	* 99
లేయర్	* 82
బ్రాయిలర్ చికెన్	*152
స్కిన్‌లెస్ చికెన్	* 178
లేయర్ చికెన్	* 140

నిమ్మ ధరలు(బస్తా)

	సన్నవి	పెద్దవి	పండ్లు
వెంకటగిరి	500	1200	600
పొదలకూరు	1000	2400	600
గూడూరు	600-800	900-1400	300-600

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
32.4°/25.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30	సత్యవాక్యం
ఉ.07.00	న్యూస్ 360
ఉ.07.30	కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00	రీజనల్ న్యూస్
ఉ.09.30	కాకినాడ ఎలక్షన్
ఉ.10.00	సాక్షి న్యూస్
ఉ.10.30	కాకినాడ ఎలక్షన్
ఉ.11.30	కాకినాడ ఎలక్షన్
మ.02.30	కెరీర్ ప్లస్
సా.04.30	కాకినాడ ఎలక్షన్
సా.05.00	స్పీడ్ న్యూస్
సా.05.30	జనపథం
సా.06.30	పండగ వేళ
రా.07.30	స్టార్ స్టార్
రా.08.00	మనసులో మాట
రా.09.00	న్యూస్ 360
రా.10.30	సదరన్ స్పైస్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ



జై జై గణేశా.. జయమునివ్వు గణేశా

సింహపురిలో 'చవితి' శోభ

నెల్లూరు(బృందావనం) : జైజై గణేశా.. జై బోలో గణేశ్ మహరాజ్‌కీ జై.. గణపతి బప్పా మోరియా అంటూ నెల్లూరు నగరం గణపతి నామస్మరణతో పులకించి పోయింది. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలోని ప్రధాన కూడళ్లు, వీధుల్లో ఏర్పాటు చేసిన గణనాథుల తాత్కాలిక ప్రతిమలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత తల్పగిరి రంగనాథ స్వామి, మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి, స్టోన్‌హౌస్‌పేట, పప్పులవీధిలోని శ్రీసిద్ధి విఘ్నేశ్వరాలయం తదితర ఆలయాల్లో పార్వతీ తనయుడికి విశేష పూజలు, అభిషేకాలు, ఉత్సవాలు జరిగాయి. మరికొన్ని మండపాల్లో కొలువైన సిద్ధి, బుద్ధి వినాయకుడిని కల్యాణోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. విద్యుద్దీపాలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి మహోత్సవాలు, అన్నప్రసాద వితరణతో కోలాహలంగా నెలకొంది.

శివాజీసెంటర్‌లో..

శివాజీ సెంటర్‌లో సింహపురి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించారు. స్వామివారు సింహవాహనంపై శంకరగణేష్ రూపంలో కొలువుదీరారు. శుక్రవారం జరిగిన పూజల్లో ప్రముఖ కాంట్రాక్టర్ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి.సురేంద్రరెడ్డి, ఉత్సవ సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, కార్పొరేటర్ పిట్టి సత్యనాగేశ్వరరావు, నిర్వాహకులు కేవీ సుబ్రహ్మణ్యం, బండారు విజయకుమార్‌రెడ్డి, అడ్వొకేట్ రంగరాజన్, కె.మధు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు తేలపల్లి ఘవయ్య పాల్గొన్నారు.

కాపువీధి కూడలిలో

కాపువీధి కూడలిలో 21 అడుగుల భారీలాల్‌బాగ్‌రాజా గణపతి కొలువుదీరారు. కాపువీధి మిత్రమండలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆనం రామనారాయణరెడ్డి, కార్పొరేటర్ రంగమయూర్‌రెడ్డి, ఏసీ సుబ్బారెడ్డి, ఆనం శుభకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాణాప్రతాప్‌సెంటర్‌లో..

చిన్నబజార్ రాణాప్రతాప్ సెంటర్‌లో స్వామివారు పార్వతిపరమేశ్వర సమేతంగా కొలువుదీరారు. జిల్లా హోంగార్డు డీఎస్పీ కొల్లూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు. బీజేపీ నేత కాకరపర్తి జగన్‌మోహన్‌రావు, శుభమస్తు షాపింగ్‌మాల్ అధినేత బయ్యా వాసు, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు కొండపల్లి శ్రీకాంత్, మెంటా చంద్ర, రామదండు, చింతాల మల్లిక, మదన, సుబ్రహ్మణ్యం, సుదర్శన్, రాము, డి.సుధాకర్



శివాజీసెంటర్‌లో పూజలు చేస్తున్న వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి,సురేంద్రరెడ్డి తదితరులు

పాల్గొన్నారు. శనివారం నిర్వహించిన రక్తదానశిబిరాన్ని కార్పొరేషన్ కమిషనర్ ఢిల్లీరావు ప్రారంభించారు. మధ్యాహ్నం అన్నదానం, గణేష్ ఉత్సవాల వ్యవస్థాపకుడు జీవీఎల్ నరసింహారావు జ్ఞాపకార్థం దుస్తులు పంపిణీ చేశారు.

- పెద్దబజార్ కూడలిలో పెద్దబజార్ మిత్రమండలి ఆధ్వర్యంలో అష్టలక్ష్మి వినాయకుడు కొలువుదీరారు. తంజావూరు శిల్పకళారీతిలో సేలంకు చెందిన కళాకారులు ఈ తాత్కాలిక మండపాన్ని వినూత్నంగా ప్రతిష్టించారు.
- పెద్దబజార్ యువసేన ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి ఆశీర్వాద అద్దాల వినాయకుడు కొలువుదీరి కనువిందుచేశారు. వి.భాస్కర్, పి.మల్లికార్జునరావు, పీవీ చలమయ్య, సుధీర్ పర్యవేక్షించారు.
- బారకాసు సెంటర్‌లో బారకాసు మిత్రమండలి ఆధ్వర్యంలో బారకాసు రామమందిరం వద్ద అర్ధనారీశ్వర గణేషుడు కనువిందు చేశారు.
- చిన్నబజార్ రామమందిరంలో సమీపంలో మరాఠా మిత్రమండలి ఆధ్వర్యంలో లాల్‌బాగ్ రాజా గణపతి, పణతులవారి వీధిలోని మహాలక్ష్మి ఆలయం వద్ద భార్గవ్ మిత్రమండలి ఆధ్వర్యంలో వరసిద్ధిగణేష్, ఆచారివీధిలోని పెద్దపోస్టాఫీస్ మిత్రమండలి ఆధ్వర్యంలో నరసింహగణేష్ నిర్వహించారు.
- హోటల్ శివప్రియ సెంటర్‌లో 16 అడుగుల వెంకటేష్‌గణేష్, ఏసీనగర్ గిరిజనకాలనీ కిన్నెర అపార్ట్‌మెంట్ సమీపంలోని ఏసీనగర్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఓంకారబాలగణపతి, నాలుగు కాళ్ల మండపం వద్ద పరమేశ్వర ఉమాసమేతంగా పార్వతితనయుడు, విజయమహల్ సెంటర్లో గరుడ గణేష్, శెట్టిగుంటరోడ్డు వెంగమాంబ సెంటర్‌లో 15 అడుగుల ఫణీంద్రగణేష్, శెట్టిగుంటరోడ్డు లక్ష్మీపురంలో కిన్నెర ప్రసాద్ మిత్రమండలి ఆధ్వర్యంలో భారీ సెట్టింగ్‌లతో అర్ధనారీశ్వరగణపతి, బాలాజీనగర్ రైస్‌మిల్లు సెంటర్‌లో దశావతార సమేతంగా బాలగణేష్ బాలాజీనగర్ మిత్రమండలి ఆధ్వర్యంలో కొలువుదీరారు.
- బాలాజీనగర్‌లో మధురమీనాక్షి గోల్డెన్‌టెంపుల్ నమూనాలో 30 అడుగుల ఫైబర్‌తో కళాత్మకంగా రూపొందించిన శ్రీనివాసవజ్ర కిరీటధారణలో మధు, మురళీ మిత్రమండలి ఆధ్వర్యంలో గణనాథుడు సుందరంగా దర్శనమిచ్చారు.



రాణాప్రతాప్‌సెంటర్‌లో రక్తదానశిబిరంలో పాల్గొన్న కమిషనర్ ఢిల్లీరావు, బయ్యావాసు, జగన్‌మోహన్‌రావు

- బాలాజీనగర్ ఏటీఎం సెంటర్ 10వ అడ్డరోడ్డు వద్ద ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పర్ణశాల సెట్టింగ్‌లతో గోవు, పరమేశ్వర సమేతంగా నాగకన్య సమేత గణేష్, భగత్‌సింగ్‌సెంటర్‌లో సింహపురిగణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సిద్ధి, బుద్ధి సమేత గణేష్ కొలువుదీరారు. శనివారం వినాయక కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాలను జీవీటీ ప్రభాకర్, గణేష్, శ్రావణ్ పర్యవేక్షించారు.
- కోటమిట్ట సెంటర్‌లో కృష్ణదేవరాయమిత్రమండలి ఆధ్వర్యంలో గుజరాతీశైలిలో తీర్చిదిద్దిన మహరాజ్‌గణపతి కొలువుదీరారు.

ఆకట్టుకుంటున్న 15 అడుగుల మట్టిగణపతి

నెల్లూరు (బృందావనం) : నగరంలోని వీఆర్సీ కూడలిలో ఏర్పాటు చేసిన 15 అడుగుల మట్టిగణపతి ఆకట్టుకుంటోంది. వీపీఆర్ ఫౌండేషన్, నేస్తం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సైకతశిల్పి హరికృష్ణ మృణ్మయ గణపతిని తీర్చిదిద్దారు.

వెంకటేశ్వరపురంలో..

నెల్లూరు(వీఆర్సీసెంటర్) : వెంకటేశ్వరపురంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విజయ డెయిరీ ప్రాంతంలోని పంచముఖ వినాయకుడు విగ్రహం భక్తులను ఆకట్టుకుంది. శనివారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేడ్కర్‌కాలనీ పెట్రోల్‌బంకు ప్రాంతం, గాంధీగిరిజనకాలనీ, జనార్ధన్‌రెడ్డికాలనీ, నల్లకాలువ, వాటర్ ట్యాంకు ప్రాంతాల్లో పెద్ద వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసి పూజలు చేశారు.

మారుతీనగర్‌లో నేడు అన్నదానం

నెల్లూరు (సెంట్రల్) : నగరంలోని మైపాడు గేటు వద్ద మారుతీనగర్ రెండో వీధిలో మిత్రమండలి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన ఉన్న వినాయకుడి విగ్రహం వద్ద ఆదివారం అన్నదానం నిర్వహిస్తున్నట్లు మిత్రమండలి నిర్వాహకులు జి.అశోక్, సీహెచ్ వాసు, సీహెచ్, హర్ష, పి.దినేష్ తెలిపారు.

శ్రీనగర్‌కాలనీలో ..

నెల్లూరు (పొగతోట): శ్రీనగర్‌కాలనీలో వినాయకచవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉట్టి మహోత్సవం నిర్వహించారు. శనివారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో శ్రీనగర్ వినాయక చవితి ఉత్సవ అధ్యక్ష, కార్యదర్శులు కురిచేతి లక్ష్మీనారాయణరావు, గుంటూరు శ్యామ్‌ప్రసాద్ పాల్గొన్నారు.

నెమలివాహనంపై బొజ్జగణపయ్య

నెల్లూరు (వేదాయపాళెం) : వేదాయపాళెం సెంటర్‌లో నెమలివాహనంపై బొజ్జగణపయ్య భక్తుల పూజలందుకుంటున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి గణపయ్య విగ్రహ ప్రతిష్ట పూజలు జరిపారు. గ్రంథాలయసంస్థ చైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడు, నగరపాలక సంస్థ కమిషనర్ ఢిల్లీరావు, మేయర్ అబ్దుల్ అజీజ్, జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ తండ్రి, పలువురు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం సాయంత్రం ఉట్టి మహోత్సవం నిర్వహించారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నేడు లడ్డూ వేలం

నెమలివాహనంపై కొలువుదీరిన గణపయ్య లడ్డూను ఆదివారం రాత్రి 9 గంటలకు వేలం వేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్వామివారికి అలంకరించిన నగదు నోట్ల హారాన్ని కూడా వేలం వేస్తామన్నారు. వేలం ద్వారా వచ్చిన డబ్బును పేద పిల్లల ఆపరేషన్ల కోసం ఖర్చు చేయనున్నట్లు తెలిపారు.

వేదగణపతి లడ్డూ భక్తులకే..

నెల్లూరు (వేదాయపాళెం) : నగరంలోని వేదాయపాళెం సెంటర్‌లోని వేదగణపతి ఆలయం ప్రాంగణంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మహాగణపతి విగ్రహం ఎదుట నైవేద్యంగా పెట్టిన 516 కేజీల లడ్డూ ప్రసాదం భక్తులకు సొంతం కానుంది. సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఏడాది లడ్డూ వేలం రూ.2.51 లక్షలకు భక్తులు పాట పాడుకుని దక్కించుకున్నారు. సామాన్య భక్తులకు స్వామి నైవేద్యమైన లడ్డూ ప్రసాదాన్ని వారి అదృష్టం మేరకు దక్కేలా ఏర్పాట్లు చేశారు. ఈ నెల 25 నుంచి 31వ తేదీసాయంత్రం వరకు వేదగణపతి స్వామివారి విగ్రహాన్ని, ఉత్సవ విగ్రహాన్ని దర్శించుకునే భక్తులు రూ.50 చెల్లించి రశీదు పొందవచ్చు. రశీదులో పేరు, ఫోన్ నంబర్ రాసి కూపన్ బాక్స్‌లో వేయాలి. 31వ తేదీ రాత్రి జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు లక్కీ డ్రా తీస్తారు. కూపన్ బాక్సులో నుంచి వచ్చిన పేరుకు లడ్డూ ప్రసాదం అందజేస్తారు. ఇందులో కమిటీ సభ్యులకు, వారి కుటుంబసభ్యులకు అవకాశం లేకుండా నిర్ణయం తీసుకున్నారు.

చవితి వేడుకల్లో ఎమ్మెల్యే అనిల్



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ , డిప్యూటీ మేయర్ ద్వారాకానాథ్ తదితరులు

నెల్లూరు (బృందావనం) : నగరంలోని వివిధ ప్రాంతాల్లో శుక్ర, శనివారాల్లో జరిగిన వినాయక చవితి వేడుకల్లో నెల్లూరు నగర ఎమ్మెల్యే డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్ పాల్గొన్నారు. చిన్నబజార్ మరాఠా మిత్రమండలి, పణుతుల వారివీధి, ఆచారివీధి, కూరగాయలమార్కెట్, శ్రీనివాస అగ్రహారం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాల్లో కొలువైన గణనాథుడికి ఎమ్మెల్యే అనిల్ విశేష పూజలు చేశారు. కాకర్లవారివీధి, కుక్కలగుంట రాజేంద్రనగర్, నవాబుపేట ముకుందాపురం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాలను డిప్యూటీ మేయర్ ముక్కాల ద్వారకానాథ్‌తో కలసి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో కార్పొరేటర్లు వేలూరు సుధారాణి, ఓబిలి రవిచంద్ర, ఖలీల్‌అహ్మద్ నాయకులు వేలూరు మహేష్, వేలూరు రఘు, శివాచారి, రామకృష్ణాచారి, హనుమాచారి, మస్తాన్, దుష్యంత్, శైలేంద్ర, రాజేంద్ర, సుధీర్, కుమార్, నిఖిల్, శివారెడ్డి, జీపీ శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విజయ డెయిరీ వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడు



ఏసీనగర్ కిన్నెరఅపార్ట్‌మెంట్ సమీపంలో ఓంకార గణపతి



ఆటోనగర్ ఫేజ్-2లో..

శ్రీవైజయంతి ఫర్నిచర్ మేళాకు విశేష స్పందన



ఫర్నిచర్ మేళాకు హాజరైన కొనుగోలుదారులు

నెల్లూరు(సెంట్రల్): నగరంలోని మినీబైపాస్‌రోడ్డులో ఉ న్న పరమేశ్వరి కల్యాణ మం డపంలో నిర్వహిస్తున్న శ్రీ వైజయంతి ఫర్నిచర్ మేళాకు విశేష స్పందన లభిస్తున్నట్లు నిర్వాహకులు నిరంజన్‌రెడ్డి, రామిరెడ్డి తెలిపారు. ఇండియన్ , ఇంటర్నేషనల్ ఫర్ని చర్ మోడల్స్‌ను మేళాలో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. 40 శాతం మేర రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి కొనుగోలుపై రెండు ఉచిత బహుమతులను అందజేస్తున్నట్లు చెప్పారు. ఆదివారం ఫర్నిచర్స్ కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్స్ ఇస్తున్నట్లు వివరించారు. ఎంపిక చేసిన మోడల్స్‌పై గోల్డ్‌కాయిన్ ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. బజాజ్ ఫైనాన్స్ సహకారంతో వడ్డీలేని ఈఎంఐ సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు.

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా దామెర్ల



దామెర్ల శివప్రసాద్

నెల్లూరు (వీఆర్సీసెంటర్) : ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా దామెర్ల శివప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమరేందర్ సింగ్ ఆమోదంతో జాతీయ కార్యదర్శి అబ్రహాం రాయ్ మణి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా దామెర్ల శివప్రసాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా, ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేశారు.

కొండ చిలువ హల్‌చల్



గ్రామస్తుల చేతిలో హతమైన కొండచిలువ, పక్కన కొండచిలువ మింగిన కుందేలు

కలువాయి: కలువాయికి చెందిన ఓ రైతు తోటలో శనివారం కొండచిలువ హ ల్‌చల్ చేసింది. పొలంలో గడ్డి కోస్తున్న యువకుడు కుందేలును మింగి పొలం లో సంచరిస్తున్న కొండ చిలువను గమనించి భయంతో కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి ఆ పామును చంపేశారు. 10 అడుగులకు పైగా పొడవున్న కొండచిలువను కొట్టినపుడు దాని పొట్టలో నుంచి చనిపోయిన కుందేలు బయటకు వచ్చింది. విషయం తెలుసుకున్న కలువాయి వాసులు కొండచిలువను చూసేందుకు క్యూకట్టారు.

బంగారు గొలుసు అపహరణ

నెల్లూరు సిటీ: వినాయకుడి విగ్రహం తీసుకుని ఇంటికి వెళుతున్న వృద్ధురాలి మెడలోని బంగారు గొలుసును బైక్‌పై వచ్చిన గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు అపహరించుకెళ్లిన ఘటన బీవీనగర్‌లో గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాలు మేరకు..నగరంలోని బీవీనగర్‌లో నివాసం ఉంటున్న కోట సుగుణమ్మ గురువారం రాత్రి పూజ కోసం వినాయకుడి విగ్రహాన్ని కొనుగోలు చేసి తీసుకెళ్తున్నది. ఈ క్రమంలో వైవీఎం కల్యాణమండపం సమీపంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు సుగుణమ్మ మెడలోని మూడు సవర్ల గొలుసును లాక్కెళ్లారు. దీంతో బాధితురాలు ఐదో నగర పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అసభ్యకర సందేశాలు పంపించడంపై ఫిర్యాదు

నెల్లూరు సిటీ: ఆర్థిక లావాదేవీల్లో నెలకొన్న గొడవలను మనస్సులో ఉంచుకుని ఓ వ్యక్తి మొబైల్ ద్వారా తనకు అసభ్యకర మెసేజ్‌లు పంపిస్తున్నాడని బాధితురాలు ఆరో నగర పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసింది. పోలీసుల వివరాల మేరకు..నగరంలోని ఏసీనగర్‌లో పెంచల లక్ష్మీకుమార్, సీహెచ్ మాధురి దంపతులు నివసిస్తున్నారు. వీరి కుటుంబానికి, బంధువైన బండారు వరుణ్‌కుమార్ కుటుంబానికి మధ్య ఆర్థిక లావాదేవీలకు సంబంధించి కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వరుణ్‌కుమార్ తన మొబైల్ ద్వారా మాధురికి తరుచూ అసభ్యకర మెసేజ్‌లు పంపిస్తున్నాడు. దీంతో బాధితురాలు శనివారం ఆరో నగర పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై భాస్కరయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మనుబోలుపాడులో వింత వ్యాధి

- శరీరంపై గడ్డలతో 20 మందికి అస్వస్థత
- పాడిరైతుల కుటుంబాల్లో లక్షణాలు
- ఎక్స్‌ట్రా పల్మనరీ టీబీగా అనుమానిస్తున్న వైద్యులు
- నమూనాలు సేకరించి ఒంగోలు రిమ్స్‌కు తరలింపు



చిన్నారిని పరిశీలిస్తున్న వైద్యులు

దగదర్తి: మండలంలోని మనుబోలుపాడువాసులను వారం రోజుల నుంచి కొత్త రకం వ్యాధి కలవర పెడుతోంది. పాడి రైతుల కుటుంబసభ్యుల శరీరంపై వాపు, గడ్డలు వస్తున్నాయి. నొప్పుల స్వల్పంగా జ్వరం వస్తోంది. జ్వరం, గడ్డలు మందులకు తగ్గకపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సమాచారం అందుకున్న వైద్యారోగ్యశాఖ సిబ్బంది గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. గురువారం జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ వరసుందరం పరిస్థితిని సమీక్షించారు. శనివారం మరోమారు జిల్లా క్షయ నియంత్రణాధికారి వెంకట ప్రసాద్, స్థానిక వైద్యసిబ్బంది గ్రామంలో పర్యటించి మరోమారు పరిస్థితిని సమీక్షించారు. శరీరంపై వస్తున్న చీము గడ్డల నుంచి నమూనాలు సేకరించి ఒంగోలులోని రిమ్స్‌కు తరలించారు. వ్యాధి లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్న 12 మందికి కేటగిరీ–1 కింద క్షయనివారణ మందులు అందజేశారు. సాధారణంగా క్షయ వ్యాధి ఊపిరితిత్తులకు మాత్రమే వస్తుంది. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో శరీరమంతా వ్యాపిస్తుంది. వైద్యపరిభాషలో ఈ వ్యాధిని ఎక్స్‌ట్రా పల్మనరీ టీబీగా వ్యవహరిస్తారని, ప్రాథమికంగా అదే వ్యాధిగా నిర్ధారించి క్షయనివారణ మందులు పంపిణీ చేస్తున్నామని వైద్యులు తెలిపారు.

కల్తీ పాలే కారణమా...?

పాలల్లో కల్తీ కారణంగా వింత వ్యాధి ప్రబలినట్లుగా వైద్యులు అనుమానిస్తున్నారు. పాల సేకరణ కేంద్రాల్లో అధిక ఆదాయం కోసం పాలను కల్తీ చేస్తున్నారు. పాల సేకరణ కేంద్రాల్లో ఒక వంతు పాలకు రెండు వంతులు నీళ్లు కలిపి చిక్కదనం కోసం కాచిన పామాయిల్ లేదా సన్‌ఫ్లవర్ నూనె కలుపుతున్నారు. రంగు, నురగ కోసం యూరియా, పంచదార కూడా కలిపి పాలు తయారు చేస్తున్నారు. గతంలో నగరాలు, పట్టణాలకే పరిమితమైన ఈ సంస్కృతి ప్రస్తుతం పల్లెలకు వ్యాపించింది. మిల్క్ చిల్లింగ్ యూనిట్స్‌లోని కొంత మంది గ్రామాల్లోని పాలసేకరణ కేంద్రాల నిర్వాహకులతో కుమ్మక్కై ఈ దందా నడిపిస్తున్నారు. గ్రామాల్లో పాడిలేని వారికి కూడా ఈ పాలనే విక్రయిస్తున్నారు. కల్తీ పాలే వ్యాధికి కారణమని వైద్యులు ప్రాథమికంగా అంచనాకు వచ్చి పశుసంవర్ధకశాఖ సిబ్బందికి సమాచారం అందించారు. అలాగే పాడిరైతులు అధిక పాల ఉత్పత్తి కోసం బీరు పొట్టును దాణాగా, చేపు రావడానికి మత్తు టీకాలు వినియోగిస్తున్నారు. ఈ అంశాన్ని వైద్యారోగ్యశాఖ పరిశీలి స్తుంది. ఒంగోలు రిమ్స్ నుంచి నివేదిక అందిన తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని వైద్యులు తెలిపారు.

కుక్కల దాడిలో చుక్కల దుప్పి మృతి



తాగునీటి కోసం జనావాసంలోకి వచ్చిన దుప్పి

ఉదయగిరి: తాగునీటి కోసం జనావాసంలోకి వచ్చిన రెండు చుక్కల దుప్పిల్లో ఒకటి కుక్కల దాడి నుంచి తప్పించుకోగా, మరొకటి మృత్యువాత పడింది. వివరాలు..గొల్లపాళెం ప్రాంతంలో శనివారం ఉదయం 10 గంటల ప్రాంతంలో తాగునీటి కోసం ఓ దుప్పి జనావాసంలోకి వచ్చింది. కుక్కలు వెంటపడగా దుప్పి వాటి బారినుంచి తప్పించుకునేందుకు ఓ మేకల దొడ్డిలోకి వెళ్లింది. గమనించిన స్థానికులు కుక్కలను తరిమి అటవీ అధికారులకు సమాచారం అందించారు. ఎఫ్‌బీఓ వెంకటేశ్వర్లు ఘటనా స్థలానికి చేరుకుని దుప్పిని అటవీ ప్రాంతంలో వదిలేశారు. కాగా ఈ ఘటన జరిగిన మూడు గంటలకే మరో దుప్పి ఆనకట్ట వద్దకు నీటి కోసం వచ్చిన మరో దుప్పిని వెంటాడి చంపేశాయి. స్థానికులు అటవీ అధికారులకు సమాచారం అందించగా పంచనామా నిర్వహించి పాతిపెట్టారు.

పోలీసుల అదుపులో అనుమానితులు

తడ: మండలంలోని పూడి వద్ద బైక్‌లపై వెళ్తున్న కొందరు అనుమానితులను గ్రామస్తుల సమాచారంతో శుక్రవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సేకరించిన వివరాల మేరకు.. పూడిలో బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఇంటికి ఫోన్ చేయాలని ఓ వ్యక్తి నుంచి సెల్‌ఫోన్ తీసుకుని పారిపోతుండగా సదరు వ్యక్తి అడ్డుకున్నాడు. ఫోన్ తీసుకున్న ఇద్దరు పారిపోగా, మరో రెండు బైక్‌లపై వచ్చిన ఐదుగురు యువకులు ఫోన్ వ్యక్తితో వాదనకు దిగారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. వారి ద్వారా పోలీసులు మొదట పారిపోయిన ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. కాగా చెన్నై పరిధిలోని పులియాతోపు ప్రాంతానికి చెందిన వీరు వినాయకచవితి సందర్భంగా వరదయ్యపాళెం వాటర్‌ఫాల్స్‌కు వెళుతూ ఆకతాయిగా ఇలా చేసినట్టు ప్రాథమికంగా గుర్తించారు. ఇటీవల తడలో తరచూ బైక్‌ల అపహరణ, చైన్ స్నాచింగ్‌లు తరచూ జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వీరి వద్ద నుంచి మరిన్ని విరాలు లభిస్తాయేమోనన్న కోణంలో పోలీసులు శనివారం కూడా విచారణ సాగించారు.

ఇద్దరి అనుమానాస్పద మృతి



సుబ్రహ్మణ్యం మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు



మృతిపై విచారణ చేస్తున్న ఎస్సై రవినాయక్

నాయుడుపేటటౌన్: మద్యం దుకాణం వద్ద వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన పట్టణంలోని ఓ మద్యం దుకాణం వద్ద శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు..మండలంలోని మందబైలుకు చెందిన సుబ్రహ్మణ్యం కూలీగా జీవనం సాగిస్తున్నాడు. వినాయక చవితి రోజున తన మేనమామలైన మేకల శీనయ్య, రమేష్‌తో కలిసి నాయుడుపేటలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న మద్యం దుకాణానికి వెళ్లాడు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం వరకు మద్యం సేవించి అక్కడే పడిపోయాడు. మేనమామ శీనయ్య కొందరి సాయంతో సుబ్రహ్మణ్యంను బైకుపై తీసుకువస్తుండగా మార్గం మధ్యలో పడిపోయాడు. పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాల వద్దకు తీసుకెళ్లగా, అప్పటికే మృతి చెందినట్లుగా వైద్యులు తెలిపారు. దీంతో మృతదేహాన్ని మందబైలు గ్రామానికి తీసుకెళ్లిపోయాడు. ఈ విషయమై కుటుంబసభ్యుల నుంచి పోలీసులకు ఎలాంటి ఫిర్యాదు అందలేదు. అయితే మద్యం దుకాణం వద్ద సుబ్రహ్మణ్యం మృతి చెందినట్లుగా సమాచారం అందడంతో శనివారం మధ్యాహ్నం ఎస్సై రవినాయక్ గ్రామానికి వెళ్లి విచారించారు. తొలుత తమకు కేసులు ఏమి వద్దన్న మృతుడి తండ్రి చివరకు ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం జరిపించారు. సుబ్రహ్మణ్యం అతిగా మద్యం సేవించి మృత్యువాత పడ్డాడా..లేక మరేదైన దాడిలో మృతి చెందాడా అనే వివరాలు పోస్టుమార్టం రిపోర్టులో తెలుస్తాయని పోలీసులు తెలిపారు. కాగా చవితి రోజున సుబ్రహ్మణ్యం మృతి చెందడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకొన్నాయి. ఆరు నెలల గర్భిణి అయినా భార్య వాణి కన్నీరుమున్నీరుగా విలపించింది.

పబ్బులేటిపల్లిలో మరొకరు

సీతారామపురం: మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామ సమీపంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెంది ఉండడాన్ని స్థానికులు శనివారం గుర్తించారు. వివరాలు..ఉదయగిరి మండలం దుంపవారిపల్లికి చెందిన పిల్లి మాలకొండయ్య (43) కుమార్తెను మండలంలోని పెదనాగంపల్లికి చెందిన వ్యక్తికి ఇచ్చి ఈ నెల 16న వివాహం జరిపించారు. కుమార్తెను చూసేందుకు వచ్చిన మాలకొండయ్య శరీరంపై దుస్తులు లేకుండా పబ్బులేటిపల్లి సమీపంలో మరణించి ఉండడాన్ని గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సీఐ ఏవీ రమణ, ఎస్సై శ్రీనివాసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. మృతుడికి మతిస్థిమితం లేదని స్థానికులు చెబుతున్నారు. వైద్యులు వీరేష్ పోస్టుమార్టం నిర్వహించారు.

వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేయాలి

నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి



సభలో మాట్లాడుతున్న నెల్లూరు ఎంపీ మేకపాటి పక్కనే సమన్వయకర్త మేరిగ మురళి

గూడూరు: ఏ నాయకుడైనా చేసిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేయాలని, కానీ చంద్రబాబు మాత్రం ఆయన చేసిన వాగ్దానాల్లో ఒక్క శాతం కూడా తీర్చలేదని నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి విమర్శించారు. స్థానిక సీఆర్‌రెడ్డి కళ్యాణ మండపంలో శనివారం సాయంత్రం జరిగిన నియోజకవర్గ నవరత్నాల సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. దీంతో కళ్యాణ మండపం కిక్కిరిసి, బయట కూడా నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. కార్యక్రమంలో భాగంగా తొలుత దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ మేకపాటి మాట్లాడుతూ 2014 ఎన్నికల సందర్భంగా 600 హామీలను ఇచ్చిన చంద్రబాబు వాటిలో 6 హామీలను కూడా నెరవేర్చలేదన్నారు. ఈ క్రమంలో గడపగడపకూ వైఎస్సార్ కార్యక్రమంలో 100 హామీలతో కరపత్రాన్ని చూపగా, వాటిని చూసిన ప్రజలే ఏ హామీనీ అమలు చేయలేదని చెపుతున్నారన్నారు. 2004 ఎన్నికలప్పుడు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఉచిత విద్యుత్, ఫించనును రూ.75 నుంచి రూ.200లకు పెంచుతామని హామీలు ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం కానీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉచిత విద్యుత్ ఫైలుపై సంతకం చేశారన్నారు. అలాగే అర్హులైన వారందరికీ పార్టీలతో ప్రమేయం లేకుండా పింఛన్ అందించారన్నారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుకు స్వశక్తితో గెలిచే సత్తా లేదని, ఒకసారి మామను వెన్నుపోటు పొడిచి, మరోసారి బీజేపీతో పొత్తుతో సీఎం అయ్యారన్నారు. చంద్రబాబుది రక్త చరిత్రని, తన పార్టీలో కూడా ఆయనకు ఎవరైనా పోటీ పడుతున్నారని తెలిస్తే వెంటనే వారిని మట్టుబెడతారన్నారు. అలాగే జగన్‌మోహన్‌రెడ్డిని తిట్టిన వారికి మంత్రి పదవులు ఇస్తారని, సోదిరెడ్డి ఆ కోవకు చెందినవాడేనని ఎద్దేవా చేశారు. ఆ సోదిరెడ్డి నోట్ల కట్టలు చూస్తే కంపించిపోతారని, ఎక్కడ పర్సంటేజీలు వస్తే అక్కడ ప్రత్యక్షమవుతారన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక రైతులకు రూ.1250 కోట్ల విద్యుత్ బకాయిలను రద్దు చేసి రైతు పక్షపాతయ్యారని గుర్తు చేశారు. రుణమాఫీ జరగని రైతులకు కూడా ఒక్కొక్కరికి రూ.5 వేల వంతున రూ.1800 కోట్లు ఇచ్చిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందన్నారు. ఆయన పాలనలో సకాలంలో వర్షాలు పడుతూ రైతులు కళకళలాడారని, కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు, కరువూ కవలపిల్లల్లాంటి వారన్నారు. వైఎస్ ప్రవేశపెట్టిన ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను చంద్రబాబు తుంగలో తొక్కారని, అలాగే ఆరోగ్యశ్రీ నుంచి దాదాపు వంద వ్యాధులను తొలగించి ఆ పథకాన్ని అనారోగ్యశ్రీ చేశారని విమర్శించారు. కేసులకు భయపడి భూమా నాగిరెడ్డిలా టీడీపీలో చేరే పిరికి పందలు ఇక్కడ ఎవరూ లేరన్నారు. వైఎస్సార్ సీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ జెండాను మోసిన ప్రతి కార్యకర్తనూ తన భుజస్కందాలపై మోస్తానని జగనన్న భరోసా ఇచ్చారన్నారు. అనంతరం నియోజకవర్గ సమన్వయకర్త మేరిగ మురళీధర్ మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాలను ప్రకటించడంతోనే టీడీపీలో ప్రకంపనలు కలిగాయని, దేశ చరిత్రలోనే ప్రతిపక్ష నేత అంటే ఇలా అధికార పక్షం వెన్నులో వణుకు పుట్టించేలా ఉండాలని జగన్‌మోహన్‌రెడ్డి నిరూపిస్తున్నారని కొనియాడారు.

టీడీపీ నిజ స్వరూపం బయటపడింది

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు(సెంట్రల్): నంద్యాలలో ఉప ఎన్నిక ముగిసిన మరుసటి రోజు జరిగిన అరాచకంతో టీడీపీ నాయకుల నిజస్వరూపం భయటపడిందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నంద్యాలలో ఎన్నికలు ముగిసిన మరుసటి రోజు టీడీపీ నాయకుడు అభిరుచి మధు చేసిన వీరంగాన్ని ప్రజలు గమనించారన్నారు. మధు నడిరోడ్డుపై కత్తి తీసుకుని శిల్పా చక్రపాణిరెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడ్డం దారుణమన్నారు. ఇది చంద్రబాబు అరాచక పాలనకు నిదర్శనమని, ఆయన చెప్పే నీతులకు చేసే పనులకు పొంతన లేదని విమర్శించారు.

నంద్యాల నుంచే బాబు పతనం ప్రారంభం

నంద్యాల నుంచే సీఎం చంద్రబాబు రాజకీయ పతనం ప్రారంభమవుతుందని కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. ఓటమి భయంతోనే అక్కడ అరాచకాలు సృష్టిస్తున్నారని, రాజకీయంగా ఎదగడానికి చంద్రబాబు ఎంతటి దారుణానికైనా ఒడిగడతారని విమర్శించారు. సొంత మామకు వెన్నుపోటు పొడిచి, సీఎం పదవిని లాకున్న విషయాన్ని గుర్తుచేశారు. అలాగే మంత్రిగా ఉన్న సోదిరెడ్డి అనే సోమిరెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడ్డం మాని తన ప్రశ్నలకు జవాబు చెప్పాలన్నారు. శోభానాగిరెడ్డి చనిపోయిన తర్వాత ఆ బాధలో ఉన్న అఖిలప్రియపై, భూమా నాగిరెడ్డిపై చంద్రబాబు అక్రమ కేసులు పెట్టి మానసికంగా వేధించడం సోమిరెడ్డికి గుర్తు లేదా? అని ప్రశ్నించారు.

చంద్రబాబుది రక్తచరిత్ర

మొదటి నుంచి చంద్రబాబుది రక్తచరిత్ర అని, నంద్యాలలో ఓటమిని జీర్ణించుకోలేక కాకినాడలో ప్రజలను మభ్యపెట్టేందుకు నానా రకాలుగా విధ్వంసాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నంద్యాల, కాకినాడల్లో వైఎస్సార్ సీపీ గెలుపును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నెల్లూరు కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ పి.రూప్‌కుమార్‌యాదవ్, వెంకటాచలం జెడ్పీటీకేసీ వెంకటశేషయ్య, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధం

నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్



ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనిల్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఇళ్ల నిర్మాణంలో జరుగుతున్న అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమని నెల్లూరు నగర ఎమ్మెల్యే డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్ పేర్కొన్నారు. నగరంలోని 54వ డివిజన్ జనార్ధన్‌రెడ్డికాలనీలో ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎన్నికల్లో టీడీపీ మేనిఫెస్టోలో ఇళ్లులేని వారికి 18 అంకణాల స్థలం, కట్టుబడికి రూ.1.5 లక్షలు ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పటివరకు ఏ ఒక్కరికీ ఒక్క అంకణం కూడా ఇచ్చిన దాఖలాల్లేవని విమర్శించారు. రూ.3 లక్షల సబ్సిడీ ఇస్తామని ప్రచారం చేసుకుంటూ 300 చ.అడుగులకు రూ.6.6 లక్షలు వసూలు చేస్తున్నారన్నారు. రూ.3 లక్షలు విలువచేసే ఇంటిని రూ.6.6 లక్షలకు కాంట్రాక్టరుకు ఇప్పించుకుని పేదలకు రూ.3.60 లక్షలు వడ్డీగా విధించారని, అలాగే బ్యాంకులకు నెలకు రూ.4 వేలు కట్టుకునే విధంగా ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఈ విధంగా ప్రతి ఇంటి నుంచి రూ.3 లక్షల చొప్పున రూ.150 కోట్లు దోపిడీ చేసేందుకు సిద్ధపడ్డారని అన్నారు. కలెక్టర్ ఎంత మందికైనా స్థలాలు ఇచ్చేం దుకు స్థలం ఉందని తెలియజేశారని, జెన్‌కో స్థలం పక్కనున్న 50 ఎకరాలు, నారా యణ కాలేజీ పక్కనున్న 150 ఎకరాల స్థలాన్ని 8 వేల మందికి 9 అంకణాల చొప్పున ఇవ్వొచ్చని పేర్కొన్నారు. అలాగే ఇంటి నిర్మాణానికి రూ.2 లక్షలు ఏర్పాటు చేస్తే ఆర్థిక భారం ఉండదని తెలిపారు. రూ.6.6 లక్షలకు కడతామన్న ఇళ్లకు సంబంధించి మీరు వసూలు చేసే రూ.2.2 వేలకు బదులుగా మేము రూ.1300లకే నిర్మించి ఇస్తామని బహిరంగంగా చెబుతున్నామన్నారు. ప్రజలకు రూ.2 లక్షల ఆర్థిక భారం తగ్గిస్తామని, బ్యాంకులకు రూ.400 కట్టేవిధంగా ఏర్పాటు చేస్తామని వివరిం చారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక అర్హులైన వారందరికీ 9 అంకణాల స్థలం తో పాటు రూ.3 లక్షలతో ఇళ్లు కట్టించి ఇచ్చే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దేవరకొండ అశోక్, ఓబిలి రవిచంద్ర, నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్కే అన్వర్, ఆర్.జెస్సీ, ఎస్కే జమీర్, ఖయ్యూం, బాబు, హర్షద్, ఖాదర్, ప్రసాద్, నాగసుబ్బారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

యూత్ బూతును అనుసరిస్తోంది

పేరడీ గురుస్వామి ఆవేదన



కావలి: ఆహ్లాదకరమైన హాస్యాన్ని ఆస్వాదించాల్సిన యువత, అర్థంపర్థంలేని అసభ్యకరమైన పదాలనే హాస్యంగా భావించి, అనుసరిస్తోందని, ప్రఖ్యాత పేరడీ గురుస్వామి అన్నారు. కావలిలో ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంనేందుకు శనివారం పట్టణానికి వచ్చిన ఆయన 'సాక్షి' తో ముచ్చటించారు.

సాక్షి: మీ ప్రస్థానం గురించి చెప్పండి.

పేరడీ గురుస్వామి: మాది వైఎస్సార్ కడప జిల్లాలోని పోరుమామిళ్ల, అక్కడే టెన్త్ పూర్తి చేశాను. నాన్న ప్రభుత్వోగి కావడంతో తర్వాత హైదరాబాద్‌కు బదలీ అయ్యాం. అలా హైదరాబాద్‌లోనే స్థిరపడిపోయాను. పోస్టల్ శాఖలో ఉద్యోగం రావడంతో దాన్ని చేసుకుంటూ హాస్యభరిత కార్యక్రామలు నిర్వహిస్తుంటాను.

సాక్షిః మీ హాస్యంలో ప్రత్యేకత ఏమిటి

పేరడి గురుస్వామి: సినిమా పాటలకు పేరడీ కట్టి అదే పాటలోని సాహిత్యాన్ని 25 రకాలుగా పాడుతాను. ఉదాహరణకు 'నెల్లూరి నెఱజాణా...నే కుంకుమల్లే మారిపోనా..' పాటను హరిదాసు, బుర్రకథ, ఉగ్గుకథ రూపంలో పాడుతాను. ప్రజలకు బాగా గుర్తుండిపోయిన పాటనే అదే లిరిక్స్‌తో నేటి తరం యువతీ యువకులకు తెలియనీ ప్రాచీన సంగీత మాధ్యమాలను తెలియజేసే ప్రయత్నం చేస్తాను.

సాక్షి: ఎక్కెడెక్కడ మీ పేరడీ పాటలు ప్రదర్శించారు.

పేరడి గురుస్వామి: మా టీవీలో 'రివర్స్ గేర్', మా టీవీ గోల్డ్‌లో 'పేరటడీ–గారడీ', ఎన్టీవీలో 'పేరడీ–కామెడీ', దూరదర్శన్ యాదగిరిలో 'నవ్వు–నవ్వించు' తదితర కార్యక్రమాలు చేశాను. ఈటీవీ ప్లస్‌లో 'ఆహా ఈహీ ఓహో' అనే కార్యక్రమాన్ని నాతో మాట్లాడి ప్రారంభించారు. ఇప్పటి వరకూ దేశ విదేశాల్లో 6 వేల ప్రదర్శనలు ఇచ్చాను. పలు సంస్థలు ఎన్నో అవార్డులు ఇచ్చాయి.

సాక్షి: ఈ రంగంలో మీ పరిస్థితి ఎలా ఉంది

పేరడి గురుస్వామి: టీవీ కార్యక్రమాల్లో నీచమైన పదాలను అడ్డదిడ్డంగా ఉపయోగిస్తూ పకపకలతో ఈళలు వేస్తూ చప్పట్లు కొడుతుంటే యూత్ కూడా వారినే అనుసరిస్తోంది. సినిమాల్లో సీనియర్ నటులు బ్రహ్మానందాన్ని పిల్ల హీరో కొడితే జనాలు నవ్వుకుంటున్నారు. ఈ ట్రెండ్ ఇప్పుడు బలపడుతోంది. అందుకే సాంప్రదాయ భాష తోనే హాస్యం ఉండాలని వీటన్నింటికీ దూరంగా ఉన్నాను. దూరదర్శన్‌లో ప్రతిరోజు రాత్రి 7కి ప్రసారమయ్యే నవ్వు–నవ్వించు కార్యక్రమానికి యాంకర్‌గా వ్యవహరిస్తున్నాను. ఇది పూర్తిగా ఆరోగ్యకరమైన భాషతో నిండిన హాస్యభరిత కార్యక్రమం.

కేంద్రానికి మంచి బుద్ధి ప్రసాదించాలి



వినాయకుడికి వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

నెల్లూరు(టౌన్): ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించే విధంగా కేంద్రానికి మంచి బుద్ధి ప్రసాదించాలని స్థానిక శివప్రియ సెంటరులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ఏపీ ప్రత్యేక హోదా విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర కన్వీనర్ అంజయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు కావస్తున్నా ఏపీకి ప్రత్యేక హోదా గురించి పట్టించుకోవడం లేదన్నారు. తమ నిర్లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌లో 5 కోట్లు మంది భవిష్యత్తును ఆంధకారంలోకి నెట్టారని విమర్శించారు. ప్రత్యేక హోదా వస్తే పరిశ్రమలు వచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సాయిపల్లవి, వసంత, వాణి, మల్లేశ్వరి, రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.


దీపిక, మనుబోలు


హర్షిణి, మహతి, రామ్‌జీనగర్, నెల్లూరు


మంజునాథ్, హేమంత్, కోవూరు


కుమార్, కల్యాణి, గూడూరు

సెల్ఫీ విత్ గణేశ


లవ్‌నిక్, రవీంద్రనగర్, నెల్లూరు


శ్రీనివాసులు, గంగవరం



'సాక్షి' పిలుపునందుకొని వినాయక చవితి సందర్భంగా పలువురు మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేశారు. పర్యావరణ హితమే ధ్యేయంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు దూరంగా ఉండి మట్టి వినాయకులను ఇళ్లలో ప్రతిష్ఠించి పూజలు చేశారు. ఆ ప్రతిమలతో ఫొటోలు దిగి 'సెల్ఫీ విత్ గణేశ'కు పంపారు.


ఆరాధ్య, రామ్‌జీనగర్, నెల్లూరు


కారుణ్యారెడ్డి, నెల్లూరు


మస్తానమ్మ, మనుబోలు


శిశిర, మనుబోలు


మోనాశ్రీ, సోనిక, నెల్లూరు


ధనుష్, నెల్లూరు


ప్రసాద్, మనుబోలు


మాధురి, సాలుచింతల, కోవూరు


హిమసాత్విక్, గూడూరు


శ్రీస్ఫూర్తి, జినిగల వీధి, నెల్లూరు


విజయలక్ష్మి, నవలాకులతోట, నెల్లూరు


పద్మజ, కావలి

మహాగణపతిం మనసాస్మరామి



బాలాజీనగర్‌లో శ్రీనివాస వజ్రకిరీటధారణలో..



నెల్లూరు శివప్రియ సెంటర్‌లో వెంకటగణేశుడిగా..

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఊరూరా పందిళ్లను ఏర్పాటు చేసిన విగ్రహాలను ప్రతిష్ఠించారు. పిల్లలు, పెద్దలందరూ బొజ్జగణపయ్యకు పూజలు చేశారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన రావడంతో పలు ప్రాంతాల్లో మట్టి వినాయక ప్రతిమలను ఏర్పాటు చేశారు. ఉట్టి మహోత్సవాల్లో యువత ఉత్సాహంగా పాల్గొంది.

– సాక్షి నెట్‌వర్క్



నెల్లూరు సంతపేటలో నారికేళ గణేశుడిగా




నెల్లూరు నిప్పో సెంటర్‌లో..



వేదాయపాళెం చంద్రమౌళీనగర్‌లో..



వీఆర్సీ సెంటర్‌లో మట్టి వినాయక ప్రతిమ



మాగుంట లేఅవుట్లో..



శెట్టిగుంట రోడ్డు సెంటర్‌లో..



పెద్దబజార్‌లో..



వేదాయపాళెం సెంటర్‌లో హంసవాహనంలో..



నెల్లూరు ఒకటో నగర పోలీస్‌స్టేషన్ వద్ద..



రేబాలవారివీధిలోని పీటీజీ టవర్స్ వద్ద..

BIRTHDAY GREETINGS



Education

■**Flash.. Flash..** Andhra University. Degree One Sitting and 10th, Inter, PG, Diploma, B.Tech, M.Tech, ITI. Eligible for All Government Jobs. Further Details Contact: 70366 72144. [N-878012]

■**DDE:** ఎట్టి విద్యార్హత లేకుండా 18సం॥ నిండిన వారికి ఎలిజిబిలిటి టెస్ట్ ద్వారా డైరెక్ట్‌గా డిగ్రీ మరియు ఒకే సం॥లో 10th & Inter. SVR కాలేజ్, చాకలి వీధి, నెల్లూరు. ఫోన్: 88853 36491. [NA-9689]

■ఉచితంగా Computer శిక్షణ (MS.Office, Tally) and Spoken English మరియు టైలరింగ్ నందు శిక్షణ ఇచ్చి Jobs కల్పించబడును. ఉచిత హాస్టలు సదుపాయం కలదు. 88856 87777. నెల్లూరు. [N-878405]

■డైరెక్ట్‌:10th, ఇంటర్, డిగ్రీ, PG, M.Phill, Phd, డిప్లొమా, B.Tech, D,B,M.ఫార్మశీ, అడ్మిషన్స్-2017 TTC,B.Ed,UGP.Ed,B.P.Ed,HPT,TPT. 9133510357,9441579357,95333 32611 [G-597388]

COACHING

■**Lotus Medical Academy** NEET Long term New Batch Start from 1-9-2017, Netaji Nagar, Nellore. Cell: 89785 77627 [NA-7257]

■**Sri Ganesh Coaching Centre,** 8th, 9th, 10th, Inter Classes. NEET & ITI (Maths, Physics, Chemistry). Cont: 9290439481, 7780631593. [N-878323]

■Banks, Groups, పోటీ పరీక్షలకు Arithmetic & Reasoning, 1st క్లాస్ to డిగ్రీ వరకు Maths Home Tution చెప్పబడును. 86864 49720, 94945 04094. [NA-7205]

DIRECT FINAL YEAR

■ఒకే సం॥ 10th, Inter & B.A, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, Diploma, B.Tech, Eligible for Govt Jobs శ్రీభారతి స్టడీ సెంటర్, నెల్లూరు – గూడూరు. 94415 53070. [N-847550]

■10th, Inter, B.A, B.Com, B.Sc, BBA, BCA, MA, M.Com, MBA, MCA, Diploma, B.Tech. RIPS, చాకలి వీధి, నెల్లూరు. వివరాలకు సంప్రదించండి: సెల్: 80080 10144. [NA-3620]

HOME TUITIONS

■**SREE HAASA Home Tuitions:** Rank Guaranteed, real worthful coaching for IIT-JEE, NEET & 4th to 10th by Senior expert faculty. Contact: Cell: 7732066630 [NA-9687]

■**రిషిల్ కోచింగ్ సెంటర్, ఫత్తేఖాన్‌పేట, 1st to X,** Inter, Diploma, B.Tech మీ ఇంటివద్ద / మా వద్ద ట్యూషన్స్ చెప్పబడును. సెల్: 73311 20338. [N-878181]

SPOKEN ENGLISH

■**Vivek Spoken English: ABCD** లు రాకపోయిన ఇంగ్లీష్ నేర్పించబడును. అనర్గళంగా మాట్లాడించబడును. 1 సం॥ 5000/-. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోండి. 72074 71206. [NA-7014]

Goods

PACKERS & MOVERS

■ **SRR Packers & Movers, House /** Office Shifting...? Packing & Move to all over India. Lorry Parcel Service available. Cell : 95734 44666, 88974 44666, 0861-2355533. [NA-7012]

■ **Sri Sai Thirumala Packers &** Movers : Mini Lorry Suppliers, Specialist in House Hold Articles. Packing & Shifting 100% Care. Ramalingapuram, Nellore. Cell:95509 93612 [NA-7011]

Real Estate

■23 లక్షల నుండి 65 లక్షల వరకు నవాబుపేట FCI కాలనీలో ఇళ్ళు మరియు రేగడి చెలిక దగ్గర ప్లాటు 3 లక్షల 20 వేలకే అమ్మబడును. వివరాలకు సంప్ర: 70136 44155 [NA-6498]

■20 లక్షల నుండి 2 కోట్ల వరకు ఇళ్ళ ఖాళీ స్థలములు కలవు. మీ ఇళ్ళు, ప్లాట్లు అమ్మదలచిన 15 రోజులలో అమ్మి ఇవ్వగలము. 7207000444, 8977791977 [N-878321]

■నెల్లూరు హరనాథపురం నుండి ముత్తుకూరు వరకు గల లేఅవుట్స్ ప్లాట్స్ అమ్మించగలము. కొనుగోలుదారులు కూడా సంప్రదించగలరు. 83282 75777, 94919 66174. [NA-3627]

■చిన్నపడుగుపాడు నందు 10 అం॥ల మిద్దె ఇల్లు, 91/2 అం॥ల రేకుల ఇల్లు మరియు చింతాలమ్మ గుడి ఎదురు సింగిల్ బె॥ రూ॥ ప్లాటు అమ్మబడును. 7780351164. [N-878391]

TO-LET

నెల్లూరు, చిల్డ్రన్స్ పార్క్ మెయిన్ రోడ్ నందు 7000 Sq.ft (Each floor 1400 Sq.ft) గల బిల్డింగ్ బ్యాంకులకు, ఆఫీసులకు బాడుగకు ఇవ్వబడును.

98481 44968

BUILDING FOR SALE

■నెల్లూరు, మూలాపేట E.S.R.M స్కూలు దగ్గరలోని మల్లికార్జునపురంలో 28 అం॥ స్థలంలో 45 అం॥ (2 ఫ్లోర్స్) కట్టుబడి గల బిల్డింగ్ అమ్మబడును. 8374469250, 92462 44555 [NA-468]

BUILDING CONSTRUCTION

■పాత బిల్డింగ్‌లు కాంట్రాక్ట్ పద్ధతిన పగలు కొట్టెదము. మా వద్ద టేకు దంతులు, షట్టర్లు, షెడ్డుకు ఉపయోగించి ఇనుప ట్రస్‌లు, టేకు ర్యాక్స్ కలవు. సంప్రదించండి: 9849815646. [NA-7162]

■బిస్మిల్లా గ్రౌటింగ్ వర్క్స్ : వాటర్ ట్యాంక్, స్లాబ్స్ సీలింగ్స్,బాత్‌రూములు,లీకేజీ,సిమెంట్,ఐరన్‌రేకు లకుతారుపట్టవర్క్స్,పక్కాగావాటర్‌ప్రూఫింగ్‌వర్క్స్,చెదలుమందు,పెస్ట్‌కంట్రోలు,పాతబిల్డింగ్‌లురీమోడలింగ్&ప్లాస్టింగ్ వర్క్స్,మార్బుల్స్,హాండ్ పాలిష్ &పెయింటింగ్‌వర్క్స్‌చేయబడును.9966049735. [N-878382]

FLAT FOR SALE

■పొదలకూరు రోడ్డు, పద్మావతి సెంటర్‌లో ఓం శ్రీ వెంకయ్య స్వామి ఇ-హోమ్ నందు 738 Sqft. ఫ్లాట్: 302, సింగిల్ BR, కబోర్డ్, కారు పార్కింగ్‌తో ఫ్లాట్ అమ్మబడును. 9989210100 [N-878365]

■వనంతోపు సెంటర్ గ్రాండ్ లెవెల్ అపార్టుమెంటు నందు ఫస్ట్ ఫ్లోర్ జి1 ఫ్లాట్ 1000 SFT అన్ని వసతులతో (లిఫ్ట్, జనరేటర్, పార్కింగ్) అమ్మబడును. సంప్ర: 94415 24184. [N-878393]

■మైపాడు రోడ్డు 4వ మైలు, రాధా కృష్ణ ఎన్‌క్లేవ్ లేఅవుట్ నందు ఫుల్లీ ఫర్నిష్డ్ (POP సీలింగ్, వాల్ కెరి, సేఫ్టి గ్రిల్స్) 909 Sft ప్లాట్ కారు పార్కింగ్, బ్యాంక్ లోన్, రెడి టూ ఆక్యుపై అమ్మబడును. సెప్టెంబర్ 15 లోపు బుక్ చేసుకొన్న వారికి రిజిస్ట్రేషన్ ఫ్రీ. 9440609163 [N-878313]

HOUSE FOR SALE

■నెల్లూరు చందనా బ్రదర్స్ లైన్లో ట్రంకురోడ్డు తూర్పు ఫేసింగ్, కమర్షియల్ 3వ ఫ్లోర్ 15అం॥ కట్టుబడి ఇంటీరియర్స్ తోటి అం॥ 1,55,000/- అమ్మకం. 9492708070 [NA-7255]

■నెల్లూరు 4వ మైలు, విద్యావిహార్ స్కూలు ఎదురుగా, 17 1/2 అం॥ల స్థలములో 15 అం॥ల కట్టుబడి కలిగిన ఇండి ॥ ఇల్లు అమ్మబడును. సంప్ర: 90197 92749. [N-878392]

■నెల్లూరు, ట్రంకు రోడ్డు దగ్గరలో 71/2 అం॥ పాత ఇల్లు మరియు నెలకు 60,000/- వరకు బాడుగలు వచ్చు ఇల్లు అమ్మబడును. సంప్రదించండి: 9849409637 [NA-7010]

■ కాకుపల్లి, నెల్లూరులో ఇల్లు అమ్మకానికి కలదు. మొత్తం ఏరియా 400 చ.గ.లు. జెన్యూన్ బయ్యర్స్ మాత్రమే. సంప్ర: 9014312219 [WB-21193]

■నెల్లూరుకి దగ్గరలో గొలగమూడి గ్రామము నందు శ్రీ వెంకయ్య స్వామి గుడికి దగ్గరలో 30అం॥ల స్థలములో 15 అం॥ల కట్టుబడి కల్గిన ఇల్లు అమ్మబడును. 9000911591. [NA-7224]

■నెల్లూరు, పొదలకూరురోడ్డు,తెలుగు గంగ క్వార్టర్స్ దగ్గర గాదం రోశయ్య నగర్‌లో 15 అం॥ స్థలంలో 27 అం॥ అధునాతనంగా కట్టిన 2 ఫ్లోర్స్ నార్త్‌ఫేస్ కొత్తల్గర్ ఇల్లు అమ్మకం. సంప్ర: 97030 10777. [NA-461]

PLOT FOR SALE

■అపోలో హాస్పిటల్ దగ్గర హరనాథపురం దగ్గర దక్షిణ, తూర్పు 40 - 60 అడుగుల రోడ్డు గల ప్లాట్లు అమ్మబడును. సంప్ర: 83091 59596. [N-878377]

■కొత్తూరు రెవెన్యూకాలనీ, బుజబుజ నెల్లూరులో ప్లాట్లు అమ్మబడును. ధరలో సగం చెల్లించిన. రిజిష్టరు చేయబడును.మిగతాపైకము వాయిదాల లో చెల్లించవచ్చును. సెల్: 83098 85522. [NA-3624]

■చిల్డ్రన్స్ పార్క్, సింహపురి హాస్పిటల్ వెనుక ఇళ్ళ మధ్యకొని అనువైన ప్లాట్లు కలవు అం॥ 54 వేలు, విపిఆర్ కళ్యాణ మండపం వెనుక అం॥ 24 వేలకే మీ సొంతం స్పాట్ రిజిస్ట్రేషన్ 90102 13107. [N-878249]

■25% డిస్కౌంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ డాక్టర్స్, ఆఫీసర్స్‌కు మాత్రమే. NH5 మెయిన్‌రోడ్డుకు ఫాంహౌస్‌లకు, స్కూల్స్ ఇళ్ళకు అనువైన ప్లాట్స్, NUDA స్పాట్ రి॥తో కలవు. సెల్: 83095 88817. [NA-7198]

■నెల్లూరులోని అయ్యప్ప ట్రేడర్స్ లేఅవుట్ ఉత్తరపు ఫేసింగ్ గల 80 అం॥ స్థలము అమ్మకమునకు కలదు. సంప్రదించండి: 0861-2302060, 9949532834. [N-878369]

■90 వేలకే ప్లాట్ ఇంటర్నేషనల్ స్టేడియం నగర వనం, ఇండస్ట్రీయల్ పార్క్, అతి దగ్గరగా ప్లాట్స్ కలవు. స్పాట్‌రిజిస్ట్రేషన్‌ఫ్రీ. EMIసౌకర్యం, ఈ నెల ఆఖరి వరకు మాత్రమే. సెల్ : 94915 02699. [NA-7239]

■NH5సమీపంలో మనుబోలు దగ్గర బండేపల్లిలో అప్రూవల్ కలిగినవెంచర్‌నందువెంటనేఇల్లునిర్మించు కొనుటకు సదుపాయం కలిగిన 16 1/2 అం॥ ప్లాట్లు 2 అమ్మబడును. సెల్: 99890 01570. [NA-7220]

■నెల్లూరు తల్పగిరి కాలనీ, చంద్రబాబు నగర్ తారు రోడ్డుకి దక్షిణం వైపున 250 అం॥ ఖాళీ స్థలం మొత్తంగా గానీ, విడివిడిగా గానీ అమ్మబడును. సెల్: 94403 87557 [NA-9698]

LEASE / SALE

■నెల్లూరు నగరంలో డైకస్ రోడ్డు, శాంతి నగర్‌లో 2 అంతస్తుల మిద్దె ఇల్లు, స్కూల్స్‌కి, హాస్టల్, బ్యాంక్‌లకు లీజుకు / అద్దెకు / అమ్మకమునకు కలదు. 9346708090 [N-878312]

RENT / LEASE

■రామ్మూర్తినగర్ జి.బి.పి కళ్యాణ మండపం దగ్గర నూతన సృజన అపార్టుమెంట్ నందు 2 బెడ్‌రూమ్ ఫ్లాట్స్ కారు పార్కింగ్‌తో అమ్మబడును / అద్దెకు ఇవ్వబడును. 9502567993. [NA-7160]

■నెల్లూరు ఇస్కాన్ సిటి, మాగుంట లేఅవుట్‌లో 3 & 4 బెడ్‌రూమ్ 2500 Sft ఇల్లు బాడుగకు. సిటీలో అన్ని ఏరియాలలోఇల్లు,ఆఫీస్,గెస్ట్‌హౌస్, షోరూం లీజుకు కావాలన్నా/ఇవ్వాలన్నా 9000435611 [NA-471]

■ పొదలకూరు రోడ్ సారాయి అంగడి సెంటర్ మెయిన్‌రోడ్ 100 అంకణాలు G+4 కమర్షియల్ స్థలం LEASE/RENT షాపింగ్ మాల్స్, విద్యా సంస్థలు, బ్యాంక్స్, హాస్పిటల్‌కి అనుకూలంగా కన్‌స్ట్రక్షన్ చేయబడును. 9652910043 [H-691101]

LAND FOR SALE

■NH-5 ఫేసింగ్ (తూర్పు 600 అడుగులుతో) జాతీయ వాలీబాల్ అకాడమీ, ఓజిలి క్రాస్ రోడ్ వద్ద 21/2 ఎకరముల పొలము అమ్మబడును. సంప్రదించండి: 8886899899 [NA-6505]

TO-LET

■బుచ్చిరెడ్డిపాళెం, హరివిల్లు లే అవుట్ గ్రూప్ హౌస్‌లో అన్ని వసతులతో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు బాడుగకు కలదు. సెల్: 94944 09066. [N-847545]

■వనంతోపు శివాలయం ఎదురుగా 2వఫ్లోర్‌నందు సింగిల్ బెడ్‌రూమ్ ఇల్లు బ్యాచిలర్స్‌కు అద్దెకు ఇవ్వబడును. 96189 26010, 91601 87432. [NA-7087]

■బుచ్చిరెడ్డిపాళెంలో చెన్నూరు రోడ్డు నందు 1800 Sq.ft బ్యాంకుకి గానీ, ఆఫీస్‌కు గానీ, షోరూమ్‌లకు గానీ బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 9640337070, 9491341346. [N-878387]

■నెల్లూరు నర్తకి హాల్ ప్రక్కన, శేషసాయి టవర్స్ రోడ్ ఫేసింగ్‌లో 1వ ఫ్లోర్ - రూమ్ నెం. 15 - 300 Sft గల బిల్డింగ్ కార్పొరేట్ ఆఫీసులకు, ఇన్‌స్టిట్యూట్స్‌కు బాడుగకు. 8309562137 [NA-078]

■నెల్లూరు పెద్ద హాస్పిటల్ ఎదురుగా ఆర్.కె. టవర్ ఫ్లాట్ నెంబర్ 407, 3 బెడ్‌రూమ్ కార్ పార్కింగ్‌తో బాడుగకు కలదు. సంప్ర: 0861-2302666, 99499 21366. [N-878302]

■నెల్లూరు, చిల్డ్రన్స్ పార్క్ దగ్గర వెంకటేశ్వర నిలయం అపార్ట్‌మెంట్‌లో 2BHK, నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర 1 & 2BHK ఇళ్ళు బాడుగకు. 9440277315, 9642321033. [NA-453]

■నెల్లూరు పొగతోట నందు విశాలమైన భవనములు ఆసుపత్రులకు, విద్యాసంస్థలకు, ఆఫీసులకు, మెడికల్ షాపుకు అద్దెకు కలదు. 9032363935, 9493185947. [NA-7004]

■దర్గామిట్ట LIC ఆఫీసు ఎదురుగా CCS Nagar, Sarada Apartment లో F.No. 303, 2 BHK, 1600 Sft గల ఇల్లు బాడుగకు కలదు. సంప్ర: 97019 19804, 0861-2332052 [N-614697]

■నెల్లూరు టౌన్‌లో ఇల్లు, ఆఫీసులు, గోడౌన్స్, హోటల్స్, హాస్పిటల్స్, హాస్టల్స్ అద్దెకు కావాలన్నా/ ఇవ్వాలన్నా సంప్రదించండి: జి.ఎన్.రెంటల్స్ : 93939 88868. [NA-7208]

■ నెల్లూరు, మద్రాసు బస్టాండు వద్ద గల రావుల షాపింగ్ ఆర్కెడ్‌లోని 2వ అంతస్తులో 600 SFT 1200 SFT రూములు అద్దెకు కలవు. సంప్రదించండి : 93939 54545. [N-878407]

■ నెల్లూరు విజయమహల్‌గేట్ సెంటర్ నందు గల భవనము నందు 1వ ఫ్లోర్ లో కమర్షియల్ స్పేస్ మరియుసింగిల్‌రూములుబాడుగకు ఇవ్వబడును. సంప్రదించండి : 99485 45299, 96664 30068. [NA-7237]

■ విఆర్ కాలేజ్ దగ్గర చాకలవీధి, వేపచెట్టు గుడికి దక్షిణబాగం మొదటి అంతస్తులో ఇల్లు బాడుగకు కలదు. సంప్ర: 90005 89505, 94418 54730. [N-878171]

■SHR గెస్ట్‌హౌస్ : మినిబైపాస్ రోడ్, రామమూర్తి నగర్ 3వ మెయిన్ రోడ్డులో గల SHR గెస్ట్‌హౌస్ 4 బెడ్‌రూంలు, 2 హాళ్లు, డైనింగ్ ఏరియా, పార్కింగ్ ఏరియాతో వెనుకా ముందూ ఓపెన్ ప్లేస్‌తో అన్ని రకాల ఫంక్షన్లకు, మీటింగ్ లకు మరియు పార్టీలకు రోజువారీ/ నెలవారీ పద్ధతిన అందుబాటులో కలదు. సంప్ర: 88850 03260, 99495 56556. [NA-98]

Services

ASTROLOGY

■ శ్రీ అగస్త్య నాడీ జ్యోతిష్యాలయం. తాళపత్ర గ్రంథములు చూసి చదువు, ఉద్యోగం, వివాహము, వ్యాపారము, సంతానము మరియు అన్ని చెప్పబడును. కె విజయరాఘవన్ - 90003 61409. [NA-9694]

■జరిగింది, జరగబోయేది, జరగబోతుంది, ప్రేమ, కోర్టు, కుటుంబ ఏ సమస్యలు ఉన్న ముఖం చూసి జ్యోతిష్యం చెప్పబడును. సంప్ర : రాజు కోయదొర, సిరిమల్లీ ఫ్లెక్స్ ప్రక్కన, నెల్లూరు ✆ 99599 23006 [B-0047]

COMPUTERS

AGRI BUSINESS

■భద్రాచలం క్లోన్స్: జామాయిల్, సవక క్లోన్స్, మలబారు వేప, మునగ, ఎర్రచందనం, టేకు మొక్కలు నెల్లూరులో లభించును. సంప్రదించండి: 9490785649. [NA-7253]

■మావద్ద మేలుజాతికి చెందిన శ్రీగంధం * ఎర్ర చందనం * టేకు * మలబారు వేప మొక్కలు లభించును. ✆ 85001 10456, 96188 93279 [B-604]

BEAUTY CARE

■శ్రియ బ్యూటీపార్లర్ - సరికొత్త రీతిలో అతి తక్కువ ధరలో మీ అందాన్ని మెరుగు పరుచుటకు ఇంటివద్దనే సర్వీసు అందించగలము. సంప్ర: 91008 35981. [NA-016]

BUSINESS OFFER

■ **Data Entry New Projects Available** with Good Payout for Long Term Contract Office Setup Mandatory with 5-Min Systems. Ph: 9121775978. [HA-4268]

■నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44326 & 91339 39826. [R-168]

■గణేష్ నాగకుటీర పరిశ్రమ తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయుమిషన్‌లు కలవు. ముడి సరుకు మేమేఇస్తాం,తయారు అయినవి మేమే కొంటాం. నల్లచెరువు, 7వలైను, గుంటూరు. ✆95056 88898 [G-597340]

మిగతా 11వ పేజీలో

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును.
ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.

కార్మికుల కడుపుకొట్టి కాంట్రాక్టర్లకు దోచిపెట్టడం దారుణం

నెల్లూరు (వీఆర్సీసెంటర్) : విద్యుత్‌శాఖ అధికారులు కార్మికుల కడుపులు కొట్టి కాంట్రాక్టర్లకు సూపర్‌వైజరింగ్ పేరుతో కోట్లాది రూపాయలు దోచిపెడుతున్నారని ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీ కృష్ణ ఆరోపించారు. శనివారం నగరంలోని పూలే విగ్రహం వద్ద ఉన్న యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తూ చాలీచాలని జీతాలతో జీవనం సాగిస్తున్న కార్మికుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని గతేడాది అక్టోబర్‌లో సుప్రీంకోర్టు ఆదేశించినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోకపోవడంతో అన్ని సంఘాలతో చర్చించి సమ్మె చేపట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ విషయమై ట్రాన్స్‌కో సీఎండీ, ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీలకు సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. ఈ నెల 28న నెల్లూరు సర్కిల్ ఎస్ఈ విజయకుమార్‌రెడ్డికి సమ్మె నోటీసు ఇచ్చి, సెప్టెంబర్ 30 నుంచి సమ్మె చేపడుతామని తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు రామయ్య, జీఎస్‌బాబు, హజరత్‌వలి, రవీంద్ర, జీ సాయి, విశ్వనాథ్, సునీల్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకుడు కృష్ణ

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన గిరిజనుడి మృతి

నెల్లూరు(వేదాయపాళెం) : విషగుళికలు తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన రూరల్ మండలం పొట్టేపాళేనికి చెందిన గిరిజనుడు శీనయ్య(25) నగరంలోని రామచంద్రారెడ్డి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే శీనయ్య భార్యతో గొడవపడి విషగుళికలు మింగి ఈ నెల 16న ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్



BUSINESS OFFER

■ శ్రీ మాధా క్యాండిల్స్ రోజుకు ఆదాయం రూ॥2700 సంపాదించుకోవచ్చు. ముడి సరుకు మేమే ఇస్తాం. బై బ్యాక్ మేమే కొంటాం. నో చార్జెస్ సంప్ర: 7550173997, 7550173998 [C-852033]

■ శ్రీ వాసవి కుటీర పరిశ్రమ: తక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే మిషన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం. తయారైన సరుకు మేమే కొంటాం. హైడ్రాలిక్ మిషన్స్ కలవు. కోతి బొమ్మ సెంటర్, గుడివాడ. ✆ 98491 23008 [B-1682]

GOLD FINANCE



■ Gold Netic- బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

■ బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

FASHION DESIGNING


■ విజేత కలెక్షన్స్‌లో శారీస్, డ్రస్ మెటీరియల్స్ గ్రాండ్ లుక్ నిచ్చే మగ్గం వర్క్స్ సరసమైన ధరలలో టైలరింగ్ మరియు మగ్గం వర్క్స్ 24 గం॥లలో అందించబడును. లెహంగాస్ & డిజైనర్ బ్లౌస్‌లు మా ప్రత్యేకత. నిర్ణయించిన చీరలపై 30% డిస్కౌంట్. SRK స్కూల్ ప్రక్కన, కార్పొరేషన్ బ్యాంక్ బిల్డింగ్, మాగుంట లేఅవుట్, నెల్లూరు. 9052059777, 9642767979. [N-878135]

పుట్టగొడుగుల పెంపకం మష్రూమ్ డీలర్‌షిప్

■ పుట్టగొడుగుల పెంపకం ద్వారా ఇంటిలో గంట పనిచేస్తూ అధిక ఆదాయం. శిక్షణ ఇచ్చి పుట్టగొడుగులు మేమే కొంటాం మష్రూమ్ విత్తనాలు(స్పాన్) లభించును. నోట్ : పంక్షన్లకు, మష్రూమ్ సప్లెయ్ చేయబడును.మష్రూమ్స్ అమ్ముటకు డీలర్స్ కావలెను.సంప్ర: 9966158007 [C-617201]



KENNELS



■ K-9, Dog Training మా వద్ద పెంపుడు కుక్కలకు ట్రైనింగ్ Grooming మరియు హాస్టల్ వసతి కలదు. వివరాలకు : 91216 95057, 91216 95058. [NA-9676]


INTERNET

■ **HMC Fibernet, Purely Unlimited Plans:** 4 Mbps - 600/-, 7 Mbps - 800/-, 10 Mbps - 1100/- Only, 20 Mbps, 50 Mbps lines available. Contact: 8688866669 [NA-7252]

SOFTWARE DEVELOPMENT

■ మ్యాటిర్మోని, హాస్పిటల్స్, కన్‌స్ట్రక్షన్స్, కోచింగ్ సెంటర్స్ మొ. Website Designing చేయించబడును. మ్యాటిర్మోని వెబ్‌సైట్ రూ. 25,000/-కే . ✆ 9246242227, www.meeramu.com [T-2658]

TOURS & TRAVELS



■ దసరా సందర్భంగా షిర్డీ, 5 జోతిర్లింగాలు 3 శక్తిపీఠాలు, పండరీపురం. భద్రాచలం, కాళేశ్వరం, వరంగల్. 20.9.17 తేదీ 9 రోజులు టిక్కెట్ 1కి 9999/- కె.వాసు, నెల్లూరు. 94913 40504. [NA-7230]

■ కావేరీనది పుష్కరాలు - రామేశ్వరం యాత్ర 14-9-17 రో॥ 12 క్షే॥ రూ.6300/- కొద్ది సీట్లు కలవు. షిర్డీ యాత్ర -8 రో॥ శ్రీ సరస్వతి ట్రావెల్స్. సంప్ర:99494 17238, 99497 97907. [N-878250]

■ కావేరి పుష్కర యాత్ర: గురువాయూర్, త్రివేండ్రం, తిరుచూర్, కన్యాకుమారి, కుర్తాళం, 10 కాశీ, భవాని, రామేశ్వరం,శ్రీరంగం11.9.17టి॥రూ.5900/-, 21.9.17 3రో॥ టి:3200/-. బొబ్బల శేషయ్య: 98665 27640 [NA-466]

■ కావేరి పుష్కర యాత్రలు: శ్రీరంగం, త్రివేండ్రం, రామేశ్వరం, తంజావూరు, తిరుణళ్ళారు, నామక్కల్ తేది: 8.9.17 6 రో॥ టి1కి 5,999/-, రూం+భో॥. కె.వాసు, నెల్లూరు. సెల్: 94913 40504. [NA-7249]

MARRIAGE SERVICES

■ కాలేషారెడ్డి మ్యారేజ్ లింక్స్ సాఫ్ట్‌వేర్ డాక్టర్లు మరియు 10 నుంచి 100 కోట్లు ఆస్తి ఉన్న బిజినెస్ సంబంధాలకు సంప్రదించండి : 90100 67289. [N-878384]

JOINT REPLACEMENT

■ డా॥ వి.సునందకుమార్ రెడ్డి M.S.Ortho గారిచే EHS, APSPDCL, ESI మరియు ఇతర CGHS సౌకర్యము కల ఉద్యోగస్థులకు పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులకు అత్యాధునిక పరికరమును ఉపయోగిస్తూ **కీళ్ళ మార్పిడి ఆపరేషన్లు** ఇప్పుడు **నారాయణాద్రి హాస్పటల్** నందు ఉచితంగా చేయబడును. ఫోన్ : 7799810108. [P-2578]



■ **Wanted HM and Teachers.** PP1 - Mother Teachers, English and Social Teachers. Contact: 81430 41091. [NA-6872]

■ **Wanted Teachers to Teach** Part time NS 8th to 10th Class. Cell : 7730801766. [NA-7259]

■ **Short listed MBA, MCA, Freshers** and Retired Middle Mgnt. people consider for training. Cell: 99850 16999. [NA-6871]

■ **Jobs @ Bank Product** (Personal Loans) Telecaller: Graduate & M.S.Office. Salary: 10,000/-. Nellore Town, Sales Exe.: 10+2, Sal: 10,000/-. 8340900666 [N-878320]

■ **Hemford Vidyalaya,** Vedayapalem requires Teachers for LKG, UKG, Hindi and Telugu. Contact: 8977050555, 88855 04963. [NA-1248]

■ **Wanted Teachers for** Physics & Chemistry with English Communication Skills for Classes VIII to X. Cont: 0861-2344744, 9989010218 [N-878213]

■ **Wanted Teachers Muslim (F)** with Graduation (Degree / B.Ed) for Pre Primary & Primary Sections. English Fluency is must. Contact: 8885160009, 7981447887 [NA-9697]

■ కాపు వీధిలో గల లేడీస్ టైలర్స్ షాప్ నందు పనిచేయుటకు లేడి టైలర్ కావలెను. వివరాలకు సంప్రదించండి: 9441993185. [N-878394]

■ నెల్లూరు మద్రాసు బస్టాండు వద్ద గల గౌడ్ బార్ & రెస్టారెంట్‌లో పని చేయుటకు అనుభవం కలిగిన కెప్టన్లు కావలెను. సంప్ర: 93939 54545. [N-878406]

■ Mahindra Powerol Channel Partner నందు పని చేయుటకు అనుభవం కల్గిన లేడీ కంప్యూటర్ ఆపరేటర్ & టెలీకాలర్ కావలెను. Sal : 8K. Cont: 88856 46466, 99853 00648. [N-878187]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు మార్కెటింగ్ చేయుటకు టెలీకాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. MGB మాల్ వెనుక దర్గామిట్ట, సెల్: 93949 81116. [NA-7240]

■ విజయకేర్ హాస్పిటల్‌లోని మెడికల్ షాపు నందు పనిచేయుటకు ఫార్మాసిస్టులు (B.Pharma (Or) D.Pharma) మరియు నర్సింగ్ స్టాఫ్ కావలెను. సంప్ర: 99485 45299, 96664 30068. [NA-7238]

■ ట్రాక్టర్‌నడుపగలఅనుభవంకలిగినరైతుకుటుంబం నెల్లూరు జిల్లా, కావలి మండలం చిన్నలూరి గ్రామం దూబగుంటలో వ్యవసాయం చేయుటకు కావలెను. వసతి+మంచి జీతం. 9866639387 [G-617261]

■ ఆటో డ్రైవర్స్, సేల్స్‌మెన్ : నెల్లూరు బ్రిటానియా బిస్కెట్ ఏజన్సీకి కావలెను. అనుభవం ఉన్న, స్థానికులకు ప్రాధాన్యత. సంప్ర: 94405 37080, 99663 00916. [NA-463]

■ ప్రముఖMNCకంపెనీలోపనిచేయుటకుటెలీకాలర్స్ (F),ఎగ్జిక్యూటివ్స్(M/F)కావలెను.జీతం+కమీషన్, ఏజెంట్లు కావలెను. (M/F) కమీషన్ గృహిణిలకు అవకాశం. 86866 06466, 81063 36220. [N-878314]

■ రెడిమేడ్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ గర్ల్స్, హెల్పర్స్, బాయ్స్, బిల్లింగ్ చేయుటకు లేడీస్ కావలెను. సంప్రదించండి: సెల్: 7306084086, 7893935007. [NA-7008]

■ టెక్స్‌టైల్స్ మరియు రెడిమేడ్ షోరూంలో పనిచేయుటకు లేడీస్ మరియు జెంట్స్, అనుభవం కల్గిన HR కావలెను. సంప్రదించండి: సెల్ : 80745 61247. [NA-6996]

■ విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్ ల్యాబ్‌కు గూడూరు, ఆత్మకూరు, నాయుడు పేటలలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q : డిగ్రీ, ఆకర్ష ణీయమైన జీతం+ఇన్సెంటివ్స్+ అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పై ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ✆ 80961 85999, 83675 56999 [B-589]

■ నెల్లూరు నగరంలో గ్యాస్ సర్వేవర్క్ చేయుటకు ఆండ్రాయిడ్ మొబైల్ (1జిబిరామ్) కలిగిన యువకులు కావలెను. వయస్సు: 27 లోపు సెల్: 96187 07399, 70972 49855. [NA-23]

■ ఆసియా కస్టమ్స్ - సెల్ యాక్ససరీస్ షాప్ నందు పనిచేయుటకు కంప్యూటర్‌లో అనుభవం గల సేల్స్ గర్ల్స్ కావలెను. మంచి జీతం. సీకో టీ సెంటర్, ట్రంకు రోడ్డు, నెల్లూరు. 9347110899 [NA-060]

■ మంచి వాక్చాతుర్యం కలిగిన సేల్స్‌గర్ల్ చిల్డ్రన్స్ షాపి నందు పనిచేయుటకు కావలెను. ఆకర్షణీయమైన జీతము మరియు కమీషన్ కలవు. సెల్: 9985049965. [N-878386]

■ 10th, ఇంటర్ (P/F) కలిగిన AP Govt. గుర్తింపు పొందిన Apex కంపెనీలో జాబ్స్ కలవు. వ. 28 సం॥లలోపు, మంచి వేతనం, ఫీజ్ లేదు. రూమ్ ఫ్రీ. ✆ 91824 27345 [B-1294]

■ Ex సర్వీస్‌మెన్ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8గం॥ డ్యూటీ, జీతం: 15000/-. సంప్ర: శ్రీ రాజరాజేశ్వరి సెక్యూరిటీ సర్వీసెస్, కరెంట్ ఆఫీస్ వెనుక, నెల్లూరు. 9652211766, 9440978302 [NA-7258]

■ HDFC, Axis, ICICI బ్యాంకుల ఏజెన్సీ నందు పర్సనల్ లోన్స్ డైరెక్ట్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్ కావలెను. సంప్రదించండి: 7386948715. [NA-7256]

■ జెన్స్ రెడిమేడ్ షోరూంలో పనిచేయుటకు సేల్స్ మెన్స్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సెల్: 9347100311, 7893935007. [NA-7251]

■ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ కంపెనీ కొరకు R.O.వాటర్ ప్యూరిఫైయర్స్ & R.O. మినరల్ వాటర్ ప్లాంట్స్ టెక్నీషియన్స్ కావలెను. Freshers can also apply. 8500074575. [N-878183]

■ రెడ్డి - 57సం॥ ఒంటరికి ఇంట్లో ఉండి ఇంటి పని, వంట పని చూచుకొనుటకు ఏ బాధరబంది లేని FC/ BC స్త్రీ కావలెను. ఫోన్: 9573865827. [N-878189]

■ నెల్లూరు యురేకా ఫోర్బ్స్ నందు పనిచేయుటకు టెక్నీషియన్స్ (ఇంటర్ / ఐటిఐ) 2 వీలర్ కలిగి ఉండాలి & రిసెప్షనిస్ట్ కావలెను. మంచి జీతం. 9985134766, 9603359207 [NA-077]

■ VRC సెంటర్‌లోని ఇంటర్‌నెట్ షాపు నందు పని చేయుటకు Male అభ్యర్థులు కావలెను. Timings: 9.00 - 2.00 లేదా 2.00 to 8.00. జీతం: 3500 ఆపైన. సెల్: 98859 59772. [NA-1249]

■ ఫుల్ / పార్ట్ జాబ్స్, రిసెప్షన్, కం॥ ఆప॥, కలె॥ ఎగ్జిక్యూటివ్స్, డెలివరి బాయ్స్, సూపర్ వైజర్స్, ఐటిఐ వాళ్ళకు కూడా జాబ్స్. జీతం: 7 - 10,000/-, రూ॥ + భో॥ సంప్ర: 8463929141 [N-878322]

■ కలెక్షన్ ఏజెన్సీ నందు పనిచేయుటకు అనుభవమున్న కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సెల్: 9494451122. [NA-1219]

■ SR Ayur Pharma ISO & GMP సర్టిఫైడ్ కంపెని ప్రొడక్ట్స్‌ను మార్కెటింగ్ చేయుటకు అభ్యర్థులు కావలెను. Qul: ఇంటర్, డిగ్రీ. Cont: 88856 26363, 94931 26059 [G-550596]

■ శ్రీవినాయకలాడ్జి ఎ/సి పప్పులవీధి,స్టోన్ హౌస్ పేట, నందుపని చేయుటకు రూమ్ బాయ్స్ కావలెను. జీతం: 6000/- వయస్సు : 18 సం॥ to 40 సం॥ లోపు. సెల్: 96520 10000. [N-878326]

■ HYD 5Star Hotelsలో ఫిలింయాక్టర్ & VIP పార్టీకి క్యాటరింగ్ బాయ్స్, హె॥కా॥. వ॥ 18- 30 రూం +మీల్స్‌ఫ్రీ,జీ:12-14,500.సాత్విక(ఎ)ప్రైజెస్,రె॥మె॥ బజార్,సి॥బాద్ .8187842675/7702136573 [H-691553]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని,వంటపని, వృద్ధులసేవ, పిల్లల పోషణ చేయుటకు స్త్రీలు, హౌస్‌కీపింగ్, (M/F) కావలెను.సంప్ర.9032688849/040-66207272 [H-693227]

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు Field Officers, ASO, Security Guards స్త్రీ / పురుషులు కావలెను. మంచిజీతం, PF+ESI, భోజన వసతి కల్పించబడును. 9052504163. [T-2703]

■ కంప్యూటర్ హార్డ్‌వేర్ టెక్నీషియన్లు, లేడీ క్యాషియర్ మరియు మేనేజర్ వెంటనే కావలెను. అనుభవం మరియు ఆసక్తిగలవారు మాత్రమే సంప్ర: శృతి కంప్యూటర్స్, హోటల్ అభిరామ్ క్రింద, నెల్లూరు. సెల్: 98857 47552. [NA-104]

■ కారు డ్రైవర్ కావలెను: నెల్లూరులో బెంజి కారు నడుపుటకు 36సం॥ లోపు వయస్సు కలిగి, మంచి అనుభవం కలిగిన వారై ఉండవలెను. ఆసక్తిగలవారు 28.08.17న ఉ॥ 10 గం॥ల నుండి 1 గం॥లోపు సంప్ర: Data మేనేజ్‌మెంట్ కార్పొరేషన్, శేషసాయి టవర్స్, 2వ అంతస్తు, నర్తకి హాల్ ప్రక్కన, ఆర్.ఆర్.వీధి, నెల్లూరు. సెల్: 8885003260, 9949556556. [KAN-108]

CONSULTANCY

■ మీ సంస్థలకు కావలసిన అన్ని రకాల మ్యాన్ పవర్ సెక్యూరిటీ గార్డ్స్ / మీ అర్హతలకు తగిన ఎటువంటి జాబ్స్ కావాలన్నా సంప్ర: విన్‌టెల్ జాబ్స్ కన్సల్టెన్సీ, విఆర్‌సి. 9492737681 [N-878319]

■ 18సం॥ పైబడ్డ స్త్రీలకు శ్రీ సిటీ జాబ్స్, జీ: 9k, NLRలో డోర్‌టుడోర్‌కు జీ: 8k + భోజనం, రిసెప్ష నిస్టుకు 5 - 10k, ITI చెన్నైలో జాబ్స్ (పు), జీ: 9k, హెల్పర్స్ 9k, వసుంధర సర్వీసెస్. 8374699751 [N-878325]

నేటి నుంచి సామాజిక సేవ కార్యక్రమాలు

• చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు



వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న వెంకటేశ్వర్లు, కారంపూడి కృష్ణారెడ్డి తదితరులు

నెల్లూరు (బృందావనం) : పవన్‌కల్యాణ్ జన్మదినోత్సవ వేడుకలను ఆదివారం నుంచి వారం రోజులు నిర్వహిస్తున్నట్లు చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు కొట్టే వెంకటేశ్వర్లు తెలిపారు. విజయమహల్‌గేట్ సెంటర్ సమీపంలోని చిరంజీవి యువత జిల్లా కార్యాలయంలో శనివారం పవన్‌కల్యాణ్ జన్మదిన వారోత్సవాల వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. 27న రక్తదాన శిబిరం, 28న విజయమహల్‌గేట్ సమీపంలో వస్త్రదానం, 29న కావలిలో రక్తదాన బిరం, 30న నగరంలోని కుక్కలగుంట వద్ద ఉన్న మున్సిపల్ స్కూల్‌లో నోటు పుస్తకాల పంపిణీ, 31న నవాబుపేటలో కేక్‌కటింగ్, సేవ కార్యక్రమం, సెప్టెంబర్ 1న గూడూరులో రక్తదాన శిబిరం, సెప్టెంబర్2న పవన్‌కల్యాణ్ పుట్టినరోజు నర్తకీసెంటర్‌లో కేక్‌కటింగ్, అన్నదానం కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. చిరంజీవి యువత జిల్లా, రాష్ట్ర నాయకులు కారంపూడి కృష్ణారెడ్డి, హరి, ప్రసాద్, ఉదయ్, రవి, కిషోర్ పాల్గొన్నారు.

ఆరోపణలు చేస్తే ఊరుకోబోం



మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

నెల్లూరు (టౌన్) : ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు వ్యాపార ముసుగులో విద్యార్థి సంఘాలపై ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని పలు సంఘాల నాయకులు హెచ్చరించారు. శనివారం స్థానిక ఏఐఎస్‌ఎఫ్ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్, ఎస్‌ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఏఐవైఈ, ఏఎస్‌ఏ విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కర్నూలులో విద్యార్థిని హత్య చేసిన యాజమాన్యానికి మద్దతుగా నెల్లూరులో ప్రైవేట్ విద్యాసంస్థలు యాజమాన్యం బంద్ చేయడమేమిటని ప్రశ్నించారు. పలు విద్యార్థి సంఘాల నాయకులకు చందాలు ఇచ్చామని ప్రైవేట్ యాజమాన్యం నాయకులు చెబుతున్నారని, ఎవరికి ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్‌లో విద్యార్థి సంఘాల గురించి చులకనగా మాట్లాడితే తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ప్రైవేట్ విద్యాసంస్థల జేబులో సంఘంగా ఏబీవీపీ తయారైందని ఆరోపించారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘాల నాయకులు మధు, రమణ, కిరణ్, సిరాజ్, బాలకృష్ణ, నందకిరణ్, నాసిర్, షారూఖ్, భార్గవ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

22న వ్యక్తిత్వ వికాసంపై అవగాహనా సదస్సు

నెల్లూరు (సెంట్రల్) : లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు పినాకిని ఆధ్వర్యంలో ఈ నెల 22, 23, 24 తేదీల్లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహనా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు విక్రమ్ అన్నారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నిపుణులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో నిర్వాహకులు కిరణ్, రమేష్, మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సేవకు స్ఫూర్తి అమరావతి కృష్ణారెడ్డి



దుప్పట్లు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న హరిబాబు, అమీర్‌జాన్ తదితరులు

నెల్లూరు (బృందావనం) : లాభాపేక్ష లేకుండా సమాజానికి తన వంతు సేవలందిస్తున్న అమరావతి కృష్ణారెడ్డి సేవా కార్యక్రమాలు తమకు స్ఫూర్తి దాయకమని హరివిల్లు క్రియేషన్స్ అధినేత, బుల్లి తెరనటుడు దోర్నాల హరిబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, 25 కళాసంఘాల గౌరవ అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి, పద్మజ దంపతుల పెళ్లి రోజును పురస్కరించుకుని బాలాజీనగర్‌లోని విశాలాక్షి వృద్ధాశ్రమంలో శనివారం వృద్ధులకు దుప్పట్లు,పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమీర్ ఆర్ట్ అకాడమీ నిర్వాహకులు షేక్ అమీర్‌జాన్, విశాలాక్షి వృద్ధాశ్రమ నిర్వాహకులు కోసూరు రత్నం, వివిధ కళాసంఘాల ప్రతినిధులు శివ, మంజూరు పాల్గొన్నారు.

'బాగా ఉంటే..బురద రోడ్డును చేశారు'



బురదమయంగా మారిన కొండాయపాళెం రోడ్డు



ఆందోళన చేస్తున్న స్థానికులు

నెల్లూరు రూరల్ : నగరంలో వనంతోపు సెంటర్ నుంచి కొండాయపాళెం వెళ్లే ప్రధాన రహదారి బురదమయంగా తయారయింది. భూగర్భ డ్రైనేజీ కోసం కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా రోడ్లను తవ్వి గుంతలమయంగా చేశారు. ఈ గుంతలను పూడ్చకుండా వదిలి వేయడంతో ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో నీరు చేరింది. రోడ్డు పూర్తిగా బురదమయంగా మారడంతో వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చుట్టు పక్కల ఇళ్లల్లోకి బురదనీరు చేరుతుండటంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేయాలని పలుమార్లు కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అధికారులు స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని నినదించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రవిప్రసాద్, కొండా స్వామిరెడ్డి, ఉదయగిరి శ్రీనివాసులు, అంకోజిరావు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరి జీవితాలకు వెలుగు

▪ డాక్టర్ మంజులమ్మ



మాట్లాడుతున్న డాక్టర్ మంజులమ్మ

నెల్లూరు రూరల్ : ఒకరు నేత్రదానంతో ఇద్దరి జీవితాల్లో వెలుగు తీసుకురావచ్చని జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్, ప్రభుత్వ ప్రధాన వైద్యశాల కంటి వైద్యనిపుణురాలు డాక్టర్ మంజు లమ్మ అన్నారు. కొండాయపాళెం దళితవాడ నగరపాలక పాఠశాలల్లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో 32వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆగస్ట్ 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు నేత్రాల ఆవశ్యకతను వివరించారు. నేత్రదానం ప్రోత్సహించేందుకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నేత్రదానంపై తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు. దర్గామిట్టలోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ కాశీవిశ్వనాథ్ పాల్గొన్నారు.

సీఆర్‌టీలకు సబ్జెక్ట్‌ల్లో శిక్షణ



నెల్లూరు (టౌన్) : కస్తూర్బాగాంధీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలల్లో బోధిస్తున్న సీఆర్‌టీలకు శనివారం సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఆయా సబ్జెక్ట్‌ల్లో శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలల్లో చదువుతున్న 359 మంది విద్యార్థినులు మొదటిసారిగా ఇంగ్లిష్ మీడియంలో పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. ఈ సందర్భంగా పాఠ్యాంశంల్లోని క్లిష్టమైన అంశాలపై అనుభవం ఉన్న ఆర్‌పీలతో ఇంగ్లిష్, సాంఘికశాస్త్రం సబ్జెక్ట్‌ల్లో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం సబ్జెక్ట్‌లపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని పది కస్తూర్బా పాఠశాలల్లో పనిచేసే స్పెషల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించి వివిధ రకాల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి ఇ. విశ్వనాథ్, ఏఎంఓ అబ్దుల్‌హమీద్, సిబ్బంది పాల్గొన్నారు.

పురమందిరంలో నేడు 'ఓనం' వేడుకలు

నెల్లూరు (బృందావనం): మళయాలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని పురమందిరంలో 'ఓనం సెలబ్రేషన్స్ 2017' సంబరాలు జరుగనున్నాయని ఆ అసోసియేషన్ కార్యదర్శి సీఎస్. శివరామన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంబరాలను కలెక్టర్ ముత్యాలరాజు ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సినీనటుడు సంపూర్ణేష్‌బాబు, ఫిల్మ్ డైరెక్టర్ సాయి రాజేష్, అమరావతి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మళయాళీల సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించనున్నామన్నారు.

రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌ను నియమించాలి

నెల్లూరు (బృందావనం) : రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం కార్యదర్శి చిన్ని నారాయణరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి రోజుల్లో చైర్మన్ పదవికి గడువు కాలం ముగియడంతో నాలుగేళ్లుగా చైర్మన్ లేరన్నారు. గత నాలుగేళ్ల నుంచి రాష్ట్ర గ్రంథాలయాల్లో రచయితల నుంచి పుస్తకాలు కొనుగోలు చేసే ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎంపిక జరపాలని ఆయన కోరారు.

ఎంబీసీలకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

నెల్లూరు (సెంట్రల్) : ఎంబీసీ(అత్యంత వెనుకబడిన తరగతి)లకు న్యాయబద్ధంగా ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఏపీ ఎంబీసీ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా శీనయ్యసాగర్ డిమాండ్ చేశారు. నగరంలోని ఫత్తేఖాన్‌పేటలోని కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.1000 కోట్లు నిధులు కేటాయించాలన్నారు. ఎంబీసీల ఆవేదన పాలకులకు శాపంగా మారక ముందే న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు డి జనార్దన్, వింజమూరు మస్తాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు



అంగన్‌వాడీ పాఠశాలలో మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

నెల్లూరు (వీఆర్సీసెంటర్) : వెంకటేశ్వరపురంలోని డాన్‌బాస్కో పాఠశాల, అంగన్‌వాడీ మోడల్ ప్రీ స్కూల్‌లో శనివారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వికలాంగుల ఐక్యసంఘం, జ్ఞానేంద్ర సర్వస్వతి అందుల సేవా సమితి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ పాఠశాలలో కేక్ కట్‌చేసి చాక్లెట్లు పంచి పెట్టారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ జాషువా, వికలాంగుల ఐక్యసంఘం నిర్వాహకుడు ఎస్‌కే సనావుల్లా, జ్ఞానేంద్ర సరస్వతి అంధుల సేవా సమితి వ్యవస్థాపకుడు రవి, డాక్టర్ ప్రసాద్, ఎస్‌కే జమీర్, శ్రీవాణి పాఠశాల కరస్పాండెంట్ వివేకానందబాబు, అంగన్‌వాడీ కార్యకర్త గిరిజబాయి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా జయంతి

నెల్లూరు రూరల్ : కొండాయపాళెం దళితవాడ నగరపాలక ప్రాథమిక పాఠశాలలో భారతరత్న మదర్ థెరిసా జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌రావు మాట్లాడుతూ మదర్ థెరిస్సా కుష్టు రోగులకు, అనాథలను అక్కున చేర్చుకున్న మానవతా మూర్తి అని కొనియాడారు. హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు మాధవి, అపర్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా స్ఫూర్తి

నెల్లూరు(బృందావనం) : మదర్‌థెరిస్సా జయంతిని పురస్కరించుకుని శనివారం పడారుపల్లి వికలాంగులకాలనీలోని ఆచార్య పీసీరెడ్డి సమాజ మందిరంలో క్రాంతిమహిళా మండలి ఆధ్వర్యంలో దివ్యాంగులు, వృద్ధులకు, నిరుపేదలకు అన్నదానం, కుట్టుమిషన్, జూట్‌బ్యాగుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా మహిళామండలి అధ్యక్షురాలు గుమ్మడి వెంకటలక్ష్మి మాట్లాడుతూ దాతల సహకారంతో సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. తమకు మదర్‌థెరిస్సా సేవా స్ఫూర్తి ఆదర్శమన్నారు. కార్యక్రమంలో జిల్లా స్వచ్ఛంద సంస్థల అధ్యక్షుడు ఈవీఎస్‌నాయుడు, దాతలు, వివిధ స్వచ్ఛంద సంస్థలకు చెందిన ప్రతినిధులు స్వర్ణ గంగాధర్, తిక్కవరపు సుకుమార్‌రెడ్డి, కుసుమకుమారి, గుమ్మడి రాజగోపాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు | గురువారం | ఆగస్టు | 27 | 2017
Portal Updates:
www.sakshieducation.com
➔ IBPS PO & RRBs Officers Material and Online Practice Tests
➔ IB ACIO Success tips, Material, Solved Papers & Online Tests
➔ UPSC: CDS Exam (II) 2016 Final Result Released
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy, Visakapatnam

మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యం ఉన్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికిల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే



జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్‌హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగవత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్యవిధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab   2) Haryana
   3) Uttar Pradesh
   4) Bihar   5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett   4) Kelly Link
   5) Margaret Verble



BANK
POs, Clerks
&
Groups

8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA   2) China   3) Japan
   4) Germany   5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey   2) Yemen
   3) Syria   4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris   2) Vienna   3) Rome
    4) Venice   5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul   2) Beijing
    3) Shanghai   4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland   3) Singapore
    4) USA   5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్, జీహెచ్ఎస్,
నందికొట్కూరు

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

పదో తరగతి
మ్యాథమెటిక్స్
ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1, 2, 3, 4, 5, 6, 10వ అధ్యాయాలను పేపర్–1గా, 7, 8, 9, 11, 12, 13, 14 అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:

1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 10. క్షేత్రమితి

పేపర్-2:

7. నిరూపక రేఖాగణితం; 8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు–ఛేదన రేఖలు; 11. త్రికోణమితి, 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలుపెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ప్లాంక్షన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties



b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b




దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి




చుక్కలు కలపండి.. రంగులు వేయండి



మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి





దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.

అమెరికాలో సరస్సుల్లో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



ఆటపాటల్లోనూ రాణించాలి


మార్చ్‌ఫాస్ట్ నిర్వహిస్తున్న విద్యార్థులు

- న్యాయమూర్తి ఎం.శ్రీధర్
- నవోదయలో రీజనల్ అథ్లెటిక్ పోటీలు ప్రారంభం

మర్రిపాడు : మండలంలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 28వ రీజనల్ అథ్లెటిక్స్ మీట్ పోటీలను ఉదయగిరి కోర్టు న్యాయమూర్తి ఎం.శ్రీధర్ న్యాయమూర్తి క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు ఆటపాటల్లోనూ రాణించాలన్నారు. ఈ పోటీలకు దక్షిణ భారతదేశంలోని ఆంధ్రా, తెలంగాణ, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల్లోని 78 నవోదయ విద్యాలయాలకు చెందిన 471 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలు మూడు రోజుల పాటు విద్యాలయంలో జరగనున్నాయి. ఈ పోటీలకు ఆయా రాష్ట్రాల్లోని 8 క్లస్టర్లు అయిన అదిలాబాద్, బళ్లారి, కాసర్‌గోడ్, కొట్టాయం, మైసూర్, పుదుచ్చేరి, షిమోగా, పశ్చిమ గోదావరి నుంచి విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యార్థులకు 100 మీటర్ల పరుగు పందేలు, 400 మీటర్ల పరుగు పందేలు, 600, 3000 మీటర్ల పరుగు పందెం, ట్రిపుల్ జంప్, లాంగ్ జంప్ పోటీలను నిర్వహించారు. తొలి రోజు పోటీల్లో 100 మీటర్ల పరుగు పందెంలో షిమోగాకు చెందిన ప్రసన్న ప్రథమస్థానం సాధించగా, బళ్లారికి చెందిన రాహుల్ ద్వితీయ స్థానం, పుదుచ్చేరికి చెందిన ఆఫ్రీద్ తృతీయ స్థానం సాధించారు. 400 మీటర్ల పరుగు పందెంలో కొట్టాయంకు చెందిన ఆర్ గీతు ప్రథమ స్థానంలో నిలువగా, మైసూర్‌కు చెందిన యశ్వసిని ద్వితీయ స్థానం, బళ్లారికి చెందిన సుస్మిత తృతీయ స్థానం సాధించారు. 600 మీటర్ల పరుగు పందెంలో షిమోగాకు చెందిన అక్షిత ప్రథమ స్థానం సాధించగా, మైసూర్‌కు చెందిన యశ్వసిని ద్వితీయ స్థానం, కొట్టాయంకు చెందిన గీతు తృతీయ స్థానం సాధించారు. 3 వేల మీటర్ల పరుగు పందెంలో బళ్లారికి చెందిన రాహుల్ ప్రథమస్థానం సాధించగా, ఎస్ఎస్ శరత్ ద్వితీయ స్థానం, అదిలాబాద్‌కు చెందిన శంకర్‌కుమార్ తృతీయ స్థానం సాధించారు. ట్రిపుల్ జంప్‌లో పుదుచ్చేరికి చెందిన మణికంటారెడ్డి ప్రథమస్థానం సాధించగా, కొట్టాయంకు చెందిన ఆదర్శ్ ద్వితీయ స్థానం, పశ్చిమ గోదావరికి చెందిన ఎస్.శ్రీను తృతీయ స్థానం సాధించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా నవోదయ విద్యాలయంలోనే వసతులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ఖో ఖో క్రీడాకారుడు నవీన్‌కుమార్, మర్రిపాడు ఎస్సై అబ్దుల్ రజాక్, వైఎస్సార్ జిల్లా నవోదయ ప్రిన్సిపల్ కె సురేష్‌బాబు, కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ ఎన్‌పీ రాజన్ తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు షీల్డ్‌లు అందజేస్తున్న మేజిస్ట్రేట్ శ్రీధర్, ఎస్సై అబ్దుల్ రజాక్


హైజంప్ చేస్తున్న విద్యార్థి


లాంగ్‌జంప్ చేస్తున్న విద్యార్థి

రీచ్‌లకు ప్రత్యేక అధికారుల నియామకం

నెల్లూరు (సెంట్రల్) : జిల్లాలోని ఇసుక రీచ్‌ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు మైనింగ్ ఏడీ రాజశేఖర్ శనివారం తెలిపారు. జిల్లాలో మొత్తం 28 ఇసుక రీచ్‌లు ఉన్నాయన్నారు. వాటి పర్యవేక్షణ కోసం శాండ్ రీచ్ ఆఫీసర్లుగా పంచాయతీ కార్యదర్శులను నియమించామన్నారు. రీచ్‌ల్లో ఏమి జరుగుతుందని, రోజు ఎన్ని ట్రాక్టర్లు ఇసుక తరలిస్తున్నారు. వాటి పరిస్థితి ఏమిటి, వాహనాలు ఏర్పాటు చేసి లోడ్ చేస్తున్నారా? మనుషులతో చేస్తున్నారా? మొత్తం విషయాలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకుని వచ్చేలా వీరిని నియమించామన్నారు.

అలరించిన 'రేలారే రేలా' జానపద నృత్యాలు


జానపద, సినీనృత్యాలు చేస్తున్న కళాకారులు

నెల్లూరు (బృందావనం) : స్థానిక చిల్డ్రన్స్ పార్క్ సమీపంలోని విద్యాగణపతి ఆలయం వద్ద శనివారం మురళీఆర్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సారథ్యంలో హైదరాబాద్‌కు చెందిన 'రేలారే రేలా' బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన జానపదనృత్య గాన రవళి కార్యక్రమం అలరించింది. సినీహీరో రామ్‌చరణ్ డూప్ చేసిన సినీనృత్యాలు ప్రేక్షకుల కరతాళధ్వనులు అందుకున్నాయి. మురళీఆర్ట్స్ అధినేత శింగంశెట్టి మురళీమోహన్‌రావు మాట్లాడుతూ ప్రజల్లో ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని, వినోదాన్ని, చైతన్యాన్ని నింపేందుకు జానపద, సినీనృత్యాలు దోహదపడతాయన్నారు. ఆలయ వ్యవస్థాపకుడు పాజర్ల శంకరయ్య, శ్రీనివాసులు, కళాకారులు ఉపేంద్ర, రవి, వంశీ, అంజలి, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

29న క్రీడా దినోత్సవ పోటీలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి, జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 29న జిల్లాస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీఓ పీవీ రమణయ్య శనివారం తెలిపారు. స్థానిక ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో 16 ఏళ్లలోపు బాలబాలికలకు కబడ్డీ, వాలీబాల్, హాకీ పోటీలు నిర్వహించనున్నామన్నారు. పోటీల్లో పాల్గొన దలచిన జట్లు తమ ఎంట్రీలను ఆధార్‌కార్డు జెరాక్స్ కాపీలతో సోమవారం సాయంత్రం 6 గంటల లోపు డీఎస్‌డీఓకు అందజేయాలని సూచించారు. ఆ తర్వాత వచ్చిన ఎంట్రీలను స్వీకరించబోమని స్పష్టం చేశారు. ఎంట్రీలు అందజేసిన క్రీడా జట్టు, తమ సొంత ప్లేయింగ్ కిట్లతో హాజరుకావాలన్నారు.